ప్రపంచ సాహిత్యం-38

# మంచు తుఫాను

(ప్రేమ కవిత్వం)



## డాక్టర్ లంకా శివరామప్రసాద్

ప్రపంచ సాహిత్యం-38

# మంచు తుఫాను

## (ప్రేమ కవిత్వం)

డాక్టర్ లంకా శివరామప్రసాద్

# మంచు తుఫాను
## (ప్రేమ కవిత్వం)

Translated by

**Dr. Lanka Siva Rama Prasad**

✧✧✧————————————✧✧✧

May 2017

All rights reserved

Copyright @ 2017
by **Dr. Lanka Siva Rama Prasad**
Head of the Department
Cardiothoracic & Vascular Surgery
**Prathima Institute of Medical Sciences**
Nagunur Road, Karimnagar - 505 417, Telangana.

Published by:

**Dr. Lanka Siva Rama Prasad**
**Srijana Lokam / Writer's Corner**
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442
Email: lankasrprasad@gmail.com

Distributed by-
All leading book centers
Visalandhra Publishing House
Navodaya Publishing House

**E-book: www.kinige.com**

Price : ₹ **200** **$ 4**

Cover Design & Post Script : **Prakash Pula**

Printed at :

**Vasavi Printers**
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364

***This book is presented to...***

ఈ రచనకు ఆధార గ్రంథాలు

**Master Poems of the English Language**
**Edited by Oscar Williams**

# ప్రస్తావన

దాదాపు 50 ప్రేమగీతాలతో 'మంచు తుఫాను' పేరిట వెలువడుతున్న అద్భుత కవితల అనువాద సంపుటి ఈ పుస్తకం. ఐవర్ గర్నీ, కాంపియన్, కారీ, క్లేర్, హెర్రిక్, డ్రేటన్, బెన్ జాన్సన్, కిప్లింగ్, జాన్ విల్మాట్, కాలరిడ్జిలు వ్రాసిన మనోహరమైన కవితల సమాహారం ఈ కవితా సంపుటి.

"పొన్నచెట్టు శంకుపుష్పగుచ్ఛంలో దాగి ఉంది,
ప్రేమ అనే ఖడ్గం, తన ఒరనే కోసి వేస్తుంది"

– అని శామ్యూల్ టేలర్ కాలరిడ్జి (1772–1834) వర్ణిస్తాడు ప్రేమ అనే ఖడ్గం గురించి. వెచ్చగా ఉన్న ప్రేమ ఆనందాన్నిస్తే, శీతలమైన ప్రేమ బంధాలను కోసివేస్తుంది. ప్రేమ విజయం సాధించాలంటే మంచుతుఫానును తట్టుకోగలగాలి. –'మంచులా గడ్డకట్టిన నా హృదయాన్ని కరిగించేది ప్రేమ ఒక్కటే! అది లేనప్పుడు నేనిలానే మంచులా గడ్డకట్టిపోతా'నంటాడు రాబర్ట్ హెర్రిక్ (1591–1674).

ప్రేమ అనే జ్వాలాఖడ్గం చేసే గాయాలు, జ్ఞాపకాలు విఫల ప్రేమ సృష్టించే మంచుతుఫానుల విధ్వంసాలు, విలాపాలు పాఠకుల హృదయాల్ని పిండే విధంగా వ్యక్తీకరించబడిన ఈ కవితలు ఏనాటికీ చిరస్మరణీయాలే.

ఆంగ్ల సాహిత్యంలోని Master Poems ను అనువాదం చేసే మహాయజ్ఞంలో వెలువడుతున్న మరో మనోజ్ఞ కవితా సంపుటి 'మంచుతుఫాను'. ఎందరో లబ్ధప్రతిష్ఠులైన కవుల కవితలను పొందుపరచుకున్న ఈ పుస్తకం తెలుగు సాహితీ ప్రియుల మన్ననలనందుకుంటుందని సృజనలోకం గాఢంగా విశ్వసిస్తున్నది.

**– డాక్టర్ లంకా శివరామప్రసాద్**

# విషయసూచిక


1. ప్రేమగీతం (Love Song) .................................... Ivor Gurney ................ 9
2. తన ప్రియురాలికి (To His Love) ......................... Ivor Gurney ............. 10
3. ఏ భార్య అయినా ఏ భర్తకైనా ............................. Robert Browning ...... 11
(Any Wife to Any Husband)
4. అందగత్తెను అనుసరించు దుఃఖపు నీడా! ................ Thomas Campion ..... 18
(Follow the Fair Sun, Unhappy Shadow)
5. కరీనా వీణపాట పాడినప్పుడు ............................ Thomas Campion ..... 19
(When to her lute Corrina Sings)
6. ఓ పగటిపూట వేసవికాలంలో ............................ Thomas Campion ..... 20
(It fell on a Summers day)
7. నీ అందమైన చూపులు ................................... Thomas Campion ..... 21
(Your Fair looks enflame my desire)
8. ఆలకించండి, నిద్రపోతున్న యువతుల్లారా మీరందరూ ..... Thomas Campion ..... 22
(Hark, all you ladies that do sleep)
9. వెనక్కి తిరుగు, కొంటెవాడా! .............................. Thomas Campion ..... 24
(Turn Back, You wanton flyer)
10. సంగీతాన్ని నీ హృదయానికి శృతి చేయి ................. Thomas Campion ..... 25
(Tune thy music to thy heart)
11. ప్రశాంతమైన పశ్చిమగాలి ................................ Thomas Campion ..... 26
(The Peaceful Western Wind)
12. ఒకటో రెండో రహస్య ప్రేమలు... ......................... Thomas Campion ..... 28
(A secret love or two, I must confess)
13. మూడుసార్లు విసురు గాలిలోకి ఓక్ భస్మాన్ని ........... Thomas Campion ..... 29
(Thrice toss these Oaken ashes in the air)
14. పరిపక్వపు ఛెర్రీ .......................................... Thomas Campion ..... 30
(Cherry Ripe)

15. తిరస్కరించబడిన ప్రేమలో సామరస్యం .................. Thomas Carew ......... 31
(Mediocrity in Love Rejected)
16. చంచలురాలైన ప్రియురాలికి ............................... Thomas Carew ......... 32
(To my inconstant Mistress)
17. తిరిగి ఇవ్వబడిన తిరస్కారం................................ Thomas Carew ......... 33
(Disdain Returned)
18. నేను ప్రేమిస్తానని ఆశపడిన యువతికి.................... Thomas Carew ......... 34
(To a lady that desired I would love her)
19. అమలిన శృంగారపు ప్రేమకాదు (ఆధ్యాత్మిక ప్రేమకాదు)....... William Cartwright .. 35
(No Platonic Love)
20. పాలు పితికే వేళలో (The Milking Hour) ............. John Clare ................ 38
21. ఎలా మరచిపోగలను (How can I forget) ............. John Clare ................ 40
22. పాట (Song) ..................................................... John Clare ................ 41
23. గడ్డకట్టిన హృదయం (The Frozen Heart) ............ Robert Herrick ......... 42
24. బూటులేసులు కట్టడం (The Shoe tying) .............. Robert Herrick ......... 42
25. ప్రేమలో అసహ్యకరమైనదేదీ ఉండదు .................... Robert Herrick ......... 43
(No Loathsomeness in Love)
25 (బి). రోతపుట్టే ముద్దులు (Kisses Loathsome) ......... Robert Herrick ......... 43
26. ద్రాక్ష తీగె (The Vine) ........................................ Robert Herrick ......... 44
27. ప్రేమ అన్నిటినీ పరిమళభరితం గావిస్తుంది ............. Robert Herrick ......... 46
(Love Perfumes all parts)
28. జూలియా (Julia) ............................................... Robert Herrick ......... 46
29. ప్రేమపైన (Upon Love) ...................................... Robert Herrick ......... 47
30. నా హృదయం వధింపబడింది... ........................... Michael Drayton ...... 48
(My Heart Was Slain...)
31. నేను కాదు తప్ప ఇంకేమీ లేదు............................ Michael Drayton ...... 49
(Nothing but no and I, and I and no) .............

32. ఎన్ని నికృష్ణ, మూర్ఖ, వర్ణచిత్రాలు ........................ Michael Drayton ...... 50
(How many Paltry, Foolish, Painted things)
33. దుష్ట భూతంలా నీ అందం నన్నింకా వెంటాడుతున్నది . Michael Drayton ...... 51
(An evil spirit your beauty haunts me still)
34. ఇంకెటువంటి సహాయమూ లేదు కనుక... ............ Michael Drayton ...... 52
(Since there is no help...)
35. ప్రేమికుడి జోలపాట (The lullaby of a Lover) ..... George Gascoigne .... 53
36. అలాగే చేస్తాను, అయితే ఏమిటి? ........................ George Gascoigne .... 55
(And it I did, What then?)
37. నేనెందుకు వ్రాయను కవిత్వం గురించి .................. Ben Jonson ............... 56
(Why I write not of Love)
38. ఇసుక గడియారం (The Hour - Glass) ................ Ben Jonson ............... 57
అసూయకు వ్యతిరేకంగా (Against Jealousy) ........ Ben Jonson ............... 57
39. స్కాట్‌లాండ్‌లో వదిలేసిన నా చిత్రం ..................... Ben Jonson ............... 58
(My Picture left in Scotland)
40. స్వప్నం (The Dream) ........................................ Ben Jonson ............... 59
41. అతి ప్రాచీన గీతం (The Oldest Song) ................ Rudyard Kipling ...... 60
42. మండాలే (Mandalay) ...................................... Rudyard Kipling ...... 61
43. మేరీ, దయచూడు స్త్రీలను! (Mary, Pity Women!) Rudyard Kipling ......... 65
44. అపత్నీకుడు (The Widower) .............................. Rudyard Kipling ...... 67
45. రహెరి (Rahere) .............................................. Rudyard Kipling ...... 68
46. పాట (Song) .................................................... John Wilmot ............. 70
47. స్థిరత్వానికి వ్యతిరేకం (Against Constancy) .......... John Wilmot ............. 71
48. అంగవైకల్యపు కామాసక్తుడు (The Disabled Debauchee) . John Wilmot ............. 72
49. కాలం (Time) .................................................. Samuel Taylor Coleridge . 74
50. ఇచ్చిపుచ్చుకున్నాం (The Exchange) ..................... Samuel Taylor Coleridge . 75
50బి. పాట (Song) .................................................... Samuel Taylor Coleridge 75

# 1. ప్రేమగీతం

## (Love Song)

నల్ల ముళ్లకంచె అంచుల పక్కన
నేనొక అద్భుత స్వరాన్ని పట్టుకున్నాను.
అది అదృశ్యమయ్యేలోపునే
అందిపుచ్చుకుని, కాగితంపై వ్రాసుకున్నాను.

ఆమె కనులను, అధరాలను, శిరోజాలను
పొగిడే ఆ గీతాన్ని, కానుకగా ఇచ్చాను ఆ కన్యకు.
ఆమెకు తెలియదు, అది ఒక ముల్లు
తన స్వప్నసుందరికై వ్రాసుకున్న ప్రేమగీతమని.

సొగసులొలకబోస్తూ కృతజ్ఞతలు తెలిపిందామె.
నా మోసాన్ని ఊహించలేదామె కొద్దిగానైనా....
అయితే, ఓ నేలతల్లీ, ఇది ఒకటే మార్గమా
మగవాడి ఆక్రమణకు, ఆడపిల్ల మధురమైన లొంగుబాటుకు?

**- ఐవర్ గర్నీ**
**(Ivor Gurney 1890-1937)**

# 2. తన ప్రియురాలికి

## (To His Love)

అతడు వెళ్లిపోయాడు, మా ప్రణాళికలన్నీ
పనికిరావు, వాస్తవానికి.
మేమిక కాట్స్‌ఫీల్డ్‌పై నడుచుకుంటూపోబోము
గొర్రెలు ప్రశాంతంగా మేస్తూ, అక్కడ,
ఎవర్నీ పట్టించుకోవవి.

వేగవంతమైన అతడి శరీరం,
ఒకప్పుడు నీకు తెలిసినది
కాదు, సెవర్న్ నదిపై
నీలాకాశం క్రింద
మన చిన్ని పడవలను నడిపినది.

అతడినిప్పుడు నీవు తెలుసుకోలేవు
అతడు చనిపోయాడు
ఉన్నతంగా, అతడిని కప్పు
గర్వించదగిన వయొలెట్లతో
సెవర్న్ నది ప్రక్కనున్న ఊదావర్ణపు పూలతో.

త్వరగా కప్పు, త్వరగా కప్పు,
మందమైన పొరలతో
జ్ఞాపకాల పూల సమూహాలతో
ఆ ఎర్రటి తడి గాయాన్ని
నేనెలాగోలా మరచిపోవాలి దానిని.

**– ఐవర్ గర్నీ**
**(Ivor Gurney 1890-1937)**

# 3. ఏ భార్య అయినా ఏ భర్తకైనా

## (Any Wife to Any Husband)

**1**

ప్రియతమా, ఇది చాలా చేదైన నిజం, నీవు
నిజంగానే గాఢంగా ప్రేమిస్తున్నావు నన్ను.
నీ కనులు చెబుతున్నాయి, నీ గొంతు పెగుల్తున్నది చెప్పడానికి
ఇంత సత్యప్రమాణకంగా, ఓ జీవితకాలమంతా
నీవు ప్రేమిస్తున్నపుడు, నన్ను నీ ప్రేమ
నీ నుంచి మృత్యువు విడదీయడాన్ని చేస్తుంది ఆలస్యం.

**2**

ఎప్పటికీ నీ పక్కనే ఉంటాను, నీ చేతిని
నేనెన్నటికీ విడువబోను, నా హృదయ స్పందన
దాని లక్ష్యాన్ని చేరుకోలేకపోవడం భరించలేదు,
నీ గురించి వెదుకుతున్నపుడు నీవు లేకపోవడాన్ని,
పాత సుఖం గురించి వగరుస్తూ అది కనబడకపోవడాన్ని,
నాకు ఎప్పుడూ తెలియదు, నీ ఆత్మ నీ వదనంలో ఉందని.

**3**

ఓహ్, నేను మెల్లగా అంతర్థానమై – అలాగే జరగాల్సి ఉంది కదా–
నేను దాచగలిగితే దాస్తాను, సౌందర్యం నీకిచ్చిన ఆనందాల్ని
ఆ అనుభూతులు కూడా ముఖ్యమైనవే.
అవి అనుగ్రహించబడేవి కాదు, అయితే ఆత్మ
ప్రేమతో వస్తుంది, విధ్వంసమంతా దానిని సంపూర్ణమైన దానిగా
వదిలివేస్తుంది, దేహం నశిస్తుంది, ఆత్మ నూతన విషయాలను సృజిస్తుంది.

## 4

నా కళ్లు మసకబడ్డాయని కాదు, నీకు వాటిలో
నా ప్రేమ కనిపించకపోవచ్చు; అతడికి
ధన్యవాదములు, నాకంటిలోని వెలుగును
తన ప్రచండమైన వెలుగు నుంచి ఇచ్చి గౌరవించినవాడు
అది జనించగానే గుర్తుచేసి, అది జ్వలిస్తున్నపుడు
నాకు ధైర్యం చెప్పినాడు, చుట్టూరా చీకటి కమ్ముతున్నా.

## 5

అందుచేత, నీవెలా పరిపూర్ణుడివౌతావు, శుభ్రంగా,
తెల్లగా, లోనా బయటా ఆత్మ, ఆత్మయొక్క స్థావరం
ఒకేలా ఈ శరీరం దానిని చూపించడానికి!
ఓహ్, జీవితపు నీచమైన అఖాతంలో చివరి మూడు వంతులు–
ఈ ప్రపంచం నుంచి ఇంకే ప్రపంచంలోకి నడుపుతుంది.
నీవు ఇంకోసారి అడుగు ముందుకేసి అందుకోరాదూ ఆకాశం!

## 6

బాధగా అనిపించదా ఇలా ఆలోచించడానికి,
మన చేతుల్ని వదిలేసి మునిగిపోవడానికి!
ప్రతి పనిలోనూ నీ ప్రేమ ప్రతిఫలిస్తున్నది కాదా?
నాకు ప్రకృతి గురించి తెలుసు! ఒక పండుగ గడిస్తే చాలు!
స్మారక చిహ్నమైన పూవునలా పారవేయకు
దాని సంగీతపు ప్రతిధ్వనికి వేగాన్నివ్వకు.

## 7

అపరిచితుడు చేతితొడుగు పడినచోటనే ఉండనివ్వు.
పాతది పాతదిగా ఉంటేనే అంతా మంచిగా ఉన్నట్లు.
మానవుడికి, స్నేహితుడిగా ఉన్నందుకు కృతజ్ఞత ఉన్నది.
నీవు, నేనొకే స్వరాన్ని పాడటం చూసావు, లేదా,
ఏదో కిటికీలోంచి చూసివుంటావు, ఇటువంటి విషయాలన్నీ
మిగతా వాటిలానే త్వరత్వరగా మరపుకు తెచ్చుకుంటావు.

## 8

నేనూ చూసినట్లే ఉంటాను, మనం కలుస్తాం, విడిపోతాం;
చాలా తక్కువకాలం; నేను తెరచిన పుస్తకంలో ఒక పేజీ చివర
మడిచాను, నేను కూర్చున్న కుర్చీ, హోదాను అధిగమిస్తుంది.
గోడమీద వేలాడుతున్నది నా చిత్రమే,-
మూడు గీతలు, నా ముఖం పిలవగానే కనిపిస్తుంది.
దీనంతటికీ, ఓ చిన్ని గంట, కృతజ్ఞతలు తెలపడానికి!

## 9

కాని ఇప్పుడు, ఏళ్ల తరబడి ఆ ఘడియ స్థిరపడింది.
మనలోని మనం కలిసాము, కలిసి తిరిగాము.
ఒకప్పుడు నీవు నన్ను ప్రేమించావు, నీవు అనగలవా
నీ పక్కనే ఉన్న నీ ఆత్మతో.
'ఈమె నా శాశ్వత వధువు! అవకాశం
నా ప్రేమను మార్చదు; కాలం అడ్డుపడదు' -అని.

## 10

కాస్త మిగిలిన నా జీవిత సంధ్యాసమయపు మసక వెలుతుర్లో
సూర్యుడు అస్తమించిన దారిలో అలిసిపోయిన ప్రయాణీకుడిని.
నా దారి నుంచి చూసి, అనుకరిస్తూ నన్ను
ఓ మిణుగురు పురుగు వచ్చినట్లే వచ్చి చూసి వెళ్లిపోయింది.
సూర్యాస్తమయం వరకు అది ఎక్కడున్నట్లు?
సూర్యోదయమప్పుడు ఎక్కడుంటుందది? దేనిని నిందించాలి?

## 11

అదంత సాయపడిందా నీకు? నీవు దాని అనుకరణను
తీసుకోలేవా, అసలు వస్తువు గురించి కాదు
ఒక కాంతి కిరణం వద్ద సున్నితంగా పెట్టలేవా?
ఇంత దీర్ఘమైన మార్గమేదన్నా గుర్తుచేస్తోందా
నీవు శక్తివంతుడవైనా, నీకూ కాస్త సాయం కావాలని.
నీ గడియారాన్ని గమనించు, బలహీనులు నిద్రపోయి కలలుగననీ!

## 12

ఆహ్, తాజా ముఖాలు! ఇది యదార్థమేనా?
కొన్ని నయనాలు అందంగా, కొత్తగా ఉంటాయి, అవునా!
ఆ శిరోజాలు– వాటినెలా ఎన్నుకోవాలి, ఆ సంపదలనెలా
పట్టుకోవాలి? ఎవరైనా తన పెదాల్ని పెదాలపైనొక్కి
అడవికంచె గులాబీ పూలలా స్వచ్ఛంగా, తాజాగా,
కనబడకుండానే ఆ మంచుబిందువు జారినట్లు–

## 13

ఆమె కొరకు దాచి ఉంచిన ప్రేమను అది మార్చలేదు.
గదిలో ఖాళీగా ఉన్న గోడపై ఉన్న చిత్రాన్ని చూస్తూ
రోజల్లా కాలక్షేపం చేస్తూ ఉన్నదానికన్నా ఎక్కువగా
ఆ చిత్రం ఆమెకున్నదానినేదీ తీసుకోలేదు
కాని, టిటియాన్ వీనస్ విశ్రాంతిగా పరుండి ఉన్నపుడు
ఎవరో ఒకతను చూస్తాడు, ఇంకోసారి, తిట్టడానికేముంటుంది?

## 14

నేను తప్పకుండా చూడాలి, నేను కూర్చుని చూసే చోటు నుంచి
నాలోని నేను నన్ను అమ్ముకున్నాక, నాచేతిలోని వారంటు,
నేను చేసిన దొంగతనాలకు జారీచేయబడినది–
ఆత్మయొక్క ఏకత్వం నన్ను గర్వపడేలా చేసింది
నీ హృదయపు స్వచ్ఛతను నేనెంతగానో ప్రేమించాను
మానవ సత్యాన్ని దేవుడు గమనించేలా, అదే నా ధైర్యం.

## 15

అందుచేత 'ప్రేమా', నీవు వాడిపోవులే! కొత్త ముఖాలకు,
సమ్మోహితులు కాని వారికి అందరికీ ఇవ్వు నీ ప్రేమను.
(ఆ మాట చెప్పు, ఆలోచించు) అడ్డగించకు
పాత ముద్రణాలయం నుంచి చూపుల మూటలను తిరిగి జారీచేయి!
వాటిని కొత్తగా విడుదల చేయి, దానిపై ఉన్న చిత్రం
దానిపై లిఖించబడిన వ్రాత ఏవి ఉన్నా ఫరవాలేదు.

## 16

నిన్ను నీవు నాణెంగా మార్చుకుని ఖర్చుపెట్టడానికి వాళ్లకివ్వు.
చివరికదంతా ఒకే లక్ష్యానికి చేరుకుంటుంది.
నా ప్రేమ, నా చిత్రకళ, అన్నీ నా స్వంతమే.
విశ్వాసమున్నా, లేకపోయినా, మొత్తం సంఖ్య నిశ్చయమైనాక
నా నిధిని విచ్చలవిడిగా ఖర్చు చేసేందుకు, రావాలి నీవు తప్పకుండా
నా హృదయస్థానంలోకి, నీకోసం నేను దాచి ఉంచిన దానిలోకి.

## 17

దానిపై మరకలుండడమెలా సంభవించింది?
ఎందుకని నేను ఫాలభాగపు ఆకులమధ్య
నీ కనుబొమలపై క్షమాపణా చుంబనాన్నెందుకు ఉంచాలి?
ఇతర స్త్రీలు దాని గురించి ఎంతగానో తెలుసుకుని
మాట్లాడుకోవాలి– 'అటువంటి చూపులు, చిరునవ్వులతో
అతడు ప్రేమించేవాడు కదా, అప్పుడూ, ఇప్పుడూనూ!

## 18

నేను చనిపోయి ఋజువు చేయాలా? ఇక మిగిలిన
ఈ కొద్ది సంవత్సరాలకు ఇంత శ్రమను గమనించాలా?
తీరిక ఉంటే నా దీపాన్ని వెలిగించి వెళ్లు
నా సమాధిలోకి, తలుపు మూసి కాసేపు కూర్చో,
నాలుగు వేపులా ఉన్న నీ వదనాన్ని చూస్తావక్కడ
నాకు తెలుసు, అవి ఖాళీగా ఉంటేనే బాగుంటుందని.

## 19

నాక్కావాల్సిందల్లా కొంత సమయం; ప్రతి చూపుతో
నా మనస్సు మలుపు తిరగడం, ప్రతి పదాన్ని మరల మరల
హృదయంలో మననం చేయడం, చాలా ఎక్కువగా నేర్చుకుని
వ్యవధి దొరికినప్పుడు నిన్ను కలుసుకోడానికి సిద్ధంగా ఉండడం!
'ద్వారపు లింటెల్ కింద నిలబడి, అక్కడ అలా తిరగడానికి
అదే కారణం, నీవు పిలుస్తావని, ధైర్యం చేస్తావని.

## 20

మనిద్దరిలోకి నీవు ఉన్నతమైన దానివి
నీవు కనలేని కలలను నేనేమి కనగలను?
నా పది అడుగులను నీవు ఒక్క అంగలో దాటేస్తావు!
నేనప్పుడంటాను, ఇది ఒక ప్రయత్నం, ఈ పనికి–
దీనిని భరించగలనా, సాధ్యమయ్యేదయితే నేనడగను.
ప్రేమ ఓటమిచెందినా, నీ గర్వాన్ని నేను విశ్వసించగలను.

## 21

గర్వమా? నేను వెళ్లాల్సిన మృత్యు జీవనానికి
వెనక ఉన్న జీవితాన్ని ఆ కనులు ఆపగలవు.
ఇప్పుడు నీ అవసరం నాకెంతో ఉందని నాకు తెలిసాక
ఇంక నేను భయపడేదేమున్నది? ప్రేమ నన్ను గట్టిగా
హత్తుకుంటుంది, ఈ చిన్ని నిముషపు నిద్ర గడిచేదాకా–
రక్షింపబడి నేను మేలుకుంటాను, ఇంకెక్కడిది గర్వం!

**– రాబర్ట్ బ్రౌనింగ్**
**(Robert Browning 1812-1889)**

# 4. అందగత్తెను అనుసరించు దుఃఖపు నీడా!

**(Follow the Fair Sun, Unhappy Shadow)**

అందగత్తెను అనుసరించు, ఓ దుఃఖపు నీడా!
నిశీధిలా నీవు శ్యామల వర్ణానివి
అద్భుత సూర్యకాంతిలా అపూర్వ సౌందర్యవతి ఆమె.
అందుకనే అందగత్తెను అనుసరించు, ఓ దుఃఖపు నీడా!

ఎవరి వెలుగు నీ వెలుగును తగ్గించి వేస్తుందో ఆమెను అనుసరించు.
నీవు ఇక్కడ అవమానంలో నివసిస్తున్నా!
ఆమె స్వర్గంలో ప్రకాశిస్తున్నది దేదీప్యమానంగా,
ప్రపంచానికి జీవకాంతినిచ్చే ఆమెను అనుసరించు నీడగా.

ఆ సౌందర్యపు స్వచ్ఛమైన కిరణాలను అనుసరించు,
నిన్నింత వరకు మలమల మాడ్చిన వాటిని,
అందుకే నీవింకా నల్లగానే ఉన్నావు,
అనుసరించు ఆమెను, ఆమె దయాకిరణాలు నీపై కాంతులీనేవరకూ

ఆమె కీర్తికాంతులు ప్రకాశిస్తున్నంత దూరమూ అనుసరించు,
అప్పుడొస్తుందో అదృష్టం లేని రాత్రి
ఆరోజు ఆమె కాంతి మసక బారుతుంది
దానిని ఈ నల్లని దుఃఖపు నీడ దివ్యంగా కనుగొంటుంది.

విధి నిర్ణయించినట్లు అనుసరిస్తూనే ఉండు,
సూర్యుడికి నీడ ఉంటుంది
రెండూ ఒకేసారి మాసిపోతాయి.
సూర్యుడికి గర్వమూ, నీడకు నిరాశ– అలానే ఉంటాయి.

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

## 5. కరీనా వీణపాట పాడినప్పుడు

**(When to her lute Corrina Sings)**

కరినా తన వీణపై పాట పాడినపుడు
ఆమె స్వరం గట్టిబడిన తంత్రులకి జీవాన్నిస్తుంది;
అవి ఉచ్ఛైస్వరంలో ఉరకలు వేస్తాయి,
సవాలు చేయబడిన స్వచ్ఛమైన ప్రతిధ్వనుల్లా,
ఆమె విషాదంగా మాట్లాడుతున్నపుడు
ఆమె నిట్టూర్పుకు వీణ తంత్రులు తెగిపోతాయి.

ఆమె వీణ సజీవంగా ఉన్నా లేకున్నా
ఆమె ఉద్వేగాలతో నడపబడే, నేనూ అంతే;
ఆమె ఆనందంగా గానం చేస్తుంటే
నా ఆలోచనలలో వెల్లివిరుస్తుంది వసంతం.
ఆమె విచారంగా మాట్లాడితే
తెగిపోతాయి నా హృదయ తంత్రులూ ఆసాంతం.

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

# 6. ఓ పగటిపూట వేసవికాలంలో

## (It fell on a Summers day)

ఓ పగటిపూట వేసవికాలం
ప్రియమైన బెస్సీ నిద్రిస్తున్నది హాయిగా
తన గదిలో, మెత్తని శయ్యపై, ఆదమరచి మత్తుగా
కిటికీ తెరలు జారవిడువబడిన చక్కటి నీడలో;
జిమ్మీ రావడాన్ని, ఆమె గమనించింది,
నిద్రతో బరువెక్కుతున్న అర్ధ నిమీలపు నేత్రాలతో.

అడుగులో అడుగు వేస్తూ వచ్చాడు జిమ్మీ నెమ్మదిగా.
ఆమె ఏమీ తెలియనట్టు గాఢనిద్రలో,
మృదువుగా చేరినాడు ఆమె పంచనే,
ఆమెకు వినబడింది, కాని వినబడనట్లు,
'బెస్సీ' నిశ్చయించుకుంది మాట్లాడకూడదని
అతడు అనుకున్నాడు ఆమెను మాట్లాడించాలని-

చిన్ని సున్నితమైన ముద్దుతో మొదలు బెట్టినాడు
ఆమె కదలలేదు, మెలకువలోకీ రాలేదు.
అతడి చేతులు సుతారంగా కవ్విస్తున్నాయామెను.
అతడేం చేస్తాడా అని ఆమె కలలు గనడం లేదు
అయినా నిద్రపోతూనే ఉన్నది, అతడు చిరునవ్వు
నవ్వినాడు, తన ప్రియురాలు నిద్రలో మాయచేయబడడాన్ని.

జిమ్మీ తన ఆట ప్రారంభించాడు సుతారంగా,
బెస్సీ శయ్యలో కూరుకుపోతున్నది హాయిగా.
ఈ గారడీ నచ్చిందామెకు ఎంతో గొప్పగా.
తన మోసంతో తాను మోసపోయినా.
ఆ ఆనందపు మత్తు అనుభవించినప్పటి నుంచీ
నిద్రపోతున్నది ప్రతి మధ్యాహ్నామూ.

**- థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

# 7. నీ అందమైన చూపులు

## (Your Fair looks enflame my desire)

నీ అందమైన చూపులు జ్వలింపచేస్తాయి నా కోరికను
ప్రేమతో దాహపు జ్వాలను చల్లార్చుము.
ఆగు, అప్పుడే వెళ్లడానికి తొందరపడకు,
దయలేని దానిగా ప్రవర్తించకు.
ప్రేమ ప్రోత్సహిస్తుందేమో
ప్రేమలోని ఆనందాలను, ప్రియతమా, తిరస్కరించకు.
విను, నిశ్శబ్ద వనపు నీడను,
కాసేపు ఆగు, ఎగిరిపోకుమా నీవు.

నేను నా స్వర్గపు ఆనందాన్ని పట్టుకోగలిగానా
ఈ వెంటాడని వనంలో?
కాలపు ఆగ్రహానికి కావాలిప్పుడు
ప్రేమ ప్రతీకారం.
రా, నా ప్రియతమా, రా.
నా పెదాలు ప్రేమతో పులకితమైనవి.
మనమిక్కడ ఆగుదాం ఒంటరిగా
చనిపోదాం, చనిపోదాం, ఈ తీయని కౌగిలి సాక్షిగా.

ఇప్పుడు సరైన సమయానికి వెళ్లిపోతున్నావు,
ఇక మరలా రావద్దనా?
నిన్ను చూడగానే నా ఎద జీవంతో తొణికిసలాడుతుంది
నీవు వెళ్లిపోవడం బాధతో నింపుతుంది.
భయం ఆలస్యాన్ని భరించలేదు
రక్షణ ఆనందాన్ని ఇనుమడింపజేస్తుంది
అప్పుడు, కాలం సరైన రక్షణ ఇచ్చేంత వరకూ
వీడ్కోలు ప్రియతమా, నా ప్రాణాల నిధి రూపమా!

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

## 8. 'ఆలకించండి, నిద్రపోతున్న యువతుల్లారా మీరందరూ'

**('Hark, all you ladies that do sleep')**

ఆలకించండి, నిద్రపోతున్న యువతుల్లారా మీరందరూ
అందాల రాణి ప్రొసర్పినా
కోరుతున్నది, మీరు మేల్కొని, దుఃఖితులను ఊరడించమని;
మీరు చీకటిలో చేస్తున్నది
పగటిపూట నిషేధించబడినది.
కుక్కలు మొరుగుతున్నాయని భయపడవద్దు
రాత్రి వాటినన్నిటినీ దాచిపెట్టింది.

కాని, మీరు మీ ప్రేమికుల్ని బాధపెడ్తే
అందాల రాణి ప్రొసర్పినా
తన దేవకన్యలనందరినీ పంపుతుంది ఇక్కడకు
మీ తెల్లటి హస్తాల్ని, చేతుల్ని గిచ్చి
నలుపు, నీలంగా చేసి చితగ్గొట్టేందుకు;
దయతో వ్యథ చెందకుండా చేస్తుంది
మీ ప్రియుల కష్టాలకు, అపాయాలకు;

దిగువన పొన్నచెట్టు పొదరిళ్లలో
అందాల రాణి ప్రొసర్పినా
వెన్నెల రాత్రిలో విహరిస్తున్న వేళలో
మధురమైన ప్రేమతో కావలి కాస్తుంది.
లోతైన లోయల్లో, ఎత్తైన కొండలపై
ఏ ఫిర్యాదులూ, ఏ మూల్గులూ కదిలించరాదు
ఆమె పరివారపు పవిత్ర పర్యవేక్షణలో.

మీకు స్వంతమైన వాటిని ప్రేమతో గమనిస్తుంది.
          అందాల రాణి ప్రొసర్పినా
మిమ్మల్ని దయానా పావురం కన్నా తెల్లగా మెరిపిస్తుంది.
          ఎర్రటి గులాబీలు, తెల్లటి లిల్లీపూలు
స్వచ్ఛమైన డమాస్కస్ గులాబి ఛాయలు
          మీ బుగ్గలపై ప్రతిఫలిస్తాయి అద్భుతంగా
ప్రేమ మిమ్మల్ని ఆరాధిస్తుంది అతిలోకంగా.

ప్రేమిస్తున్న మీరందరూ, ప్రేమింపబడిన వారూ, మిమ్మల్ని
          అందాల రాణి ప్రొసర్పినా
మీ ప్రేమ చతురతను మరింత పెంచమంటున్నది;
          ఇంకా ప్రేమను పొందనివారిని
ప్రేమలోని ఆనందాలను పంచనివారిని
          ఆమె ప్రతిజ్ఞ చేసినది, వాళ్లను పంపుతుంది
ఎవర్నస్‌లో కోతులతో గడపడానికి.

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

# 9. వెనక్కి తిరుగు, కొంటెవాడా!

## (Turn Back, You wanton flyer)

వెనక్కి తిరుగు, కొంటెవాడా! కోరికతో ఎగిరేవాడా!
నా కోరికకు సమాధానమివ్వు,
పరస్పర అభివాదాలతో;
నీవు కాస్త ముందుకు వంగితే
నిజమైన సౌందర్యం కనిపిస్తుంది మరింత స్పష్టంగా,
దగ్గరి కలయికలలో.
హృదయంతో హృదయం ఆనందిస్తుంది.
ఏకం కావాలని తపిస్తుంది.
ఒకరి చేతులు ఒకరు పెనవేసుకుని
రెండు హృదయాలూ ఒకే ఆలోచనగా
గులాబి పెదవులు, ఒకే ముద్దుతో ఇంకా ఆనందిస్తాయి.

ఏ పంట దీనిలో సగం మధురంగా
ముద్దులను పండిస్తూ
నాటినాక పక్వస్థితికి పెరిగి
తీసుకునేవాడికి సూటిగా
ఇచ్చేవాడికి కూడా
ఇంత భాగ్యాన్ని కలిగిస్తుంది?
కాలపు మార్పులను గమనించదు ఖచ్చితంగా,
ఋతువులు మారిపోవడాన్నీ పట్టించుకోదు.
ఎల్లప్పుడూ ఒక తాజా వసంతం వేచి ఉంటుంది.
అప్పుడు మనం మన పెదాలతో నాటుదాం
పండించుకుందాం, ప్రేమ లాభాల్ని పంచుకుందాం.

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

# 10. సంగీతాన్ని నీ హృదయానికి శృతి చేయి

**(Tune thy music to thy heart)**

సంగీతాన్ని నీ హృదయానికి శృతి చేయుమోయీ,
కృతజ్ఞతలతో హాయిగా గానం చేయి, అలాగే నీ విచారాన్నీ,
ఏకాగ్రతకు అక్కరలేదు కళానైపుణ్యం.
పేదల సమయాన్ని ఒక్కోసారి ధనికులు తీసుకుంటారు చేబదులు.

వింత పోకడలకై విపరీతంగా కష్టపడకు
సమన్వయమిస్తుంది సంతోషాన్ని తక్కువ శ్రమకు
ఉత్సాహం బాహ్య పొగడ్తలపై చూపదు ప్రభావం
కపటం లేని ప్రేమను చూపించడానికి దాని ప్రయత్నం.

అద్భుతమైన విషయాలలో తెస్తుంది ప్రేమ, మార్పులు
మధురమైన త్యాగాలు, చల్లారిన కోపాలు
ప్రేమ అత్యున్నతమైన గౌరవాన్ని అభిలషిస్తుంది.
ప్రేమ ఒక్కటే అతడిని శాశ్వతంగా ఆనందింపజేస్తుంది.

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

# 11. ప్రశాంతమైన పశ్చిమగాలి

## (The Peaceful Western Wind)

ప్రశాంతమైన పశ్చిమ గాలులు
అదుపులో శీతాకాలపు తుఫానులు
ప్రకృతి తన ప్రతి పనిలో
జ్వలింపచేసినది వెచ్చదనాన్ని దయతో.

ముందుకు వచ్చిన మొగ్గలు శ్వాసిస్తున్నాయి మధురంగా
వాటి నేలపైనున్న పొదరిళ్లలో నుంచి
స్వర్గం, తనకు దిగువనున్న అతిశయాన్ని వీక్షిస్తూ
సంతోషంతో అలంకరించుకుంటుంది పుష్పాలతో.

చూడు, చిరునవ్వుల ఉదయాన్ని
ఆమె తూర్పు కొండలపై ప్రకాశాన్ని
మెత్తటి అడుగులతో మాయ చేస్తుంది
ఇంకా గాఢనిద్రలో పడి ఉన్నవారిని.

సంగీత ప్రియులైన పక్షులవిగో
తెలియని కొండలు, గుట్టల నుంచి
విరబూసిన తరులను, పొదలను చూడడానికి
అసంఖ్యాకంగా ఎగిరి వస్తున్నవి.

శాటరన్ ధ్వంసం చేసినవాటికి
ప్రేమల రాణి ప్రాణం పోస్తుంది
అప్పుడు నగ్నంగా ఉండే బాలుడు
ఆ పొలాల్లో హాయిగా విహరిస్తాడు.

అక్కడ అతడు తెస్తాడు ఆనందాన్ని
ప్రతి జీవమున్న దానిలోకి
మరల కొత్తగా ప్రపంచం పుట్టినట్లు
వసంతాన్ని తృప్తిపరచేందుకు.

జీవితం అన్నిటినీ ప్రసాదిస్తున్నపుడు
నా సుఖాలెందుకు మరణిస్తాయి?
నా సంతృప్తి ఎందుకు బాధపడ్తుంది?
నేను మనుషులలోకెల్లా అధముడినా?

ఓ సౌందర్యమా, నీవు నిందించబడడం లేదు
ఈ విషయంలో మరీ న్యాయంగా;
దయారహితంగా నిజమైన ప్రేమ వినియోగించబడితే
అది నీపై ఏ కరుణనూ కురిపించబోదు.

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

# 12. ఒకటో రెండో రహస్య ప్రేమలు...

## (A secret love or two, I must confess)

ఒకటో, రెండో రహస్య ప్రేమలు, నేను ఒప్పుకుంటాను,
దగ్గర ఆటలలో కొంత మార్పును కోరుకుంటాను.
అయినా, నా భర్తను నేను అమితంగా ప్రేమిస్తున్నాను.
అతడి కోరికలు, పూర్తిగానో, సగమో, వెంటనే తీరుస్తాను.
అన్నివేళలా సర్దుకుపోడానికి సిద్ధంగా ఉంటాను.

అతడి స్వంతనికి అతడేమీ అడగడు, అయినా పొందుతాడు.
అయినా అతడు కీచు కీచుమంటాడు, యధార్థానికి పట్టించుకోను నేను.

వసంతాన్ని తోడుకున్నకొద్దీ ప్రవహిస్తుందది,
కాంతిని కోల్పోతుందా దీపం మిగతావాటిని వెలిగించినా?
నష్టాన్ని ఎప్పటికి తెలియని వ్యక్తి నష్టపోయినట్లేనా?
అంతులేని సంపదలతో ఊపిరాడని వ్యక్తి ధనవంతుడేనా?
నా మోటుతనమంటుంది ఎవరూ తియ్యటి గులాబీలను పంపరాదని.
అతడికి కావాల్సిన దానికన్నా ఎక్కువ నేనిస్తున్నానుగా
అయినా అతడు కీచుకీచుమంటాడు, పట్టించుకోను నేను,

తెలివిగల విలుకాళ్లు ఒకటికన్నా ఎక్కువ బాణాలు మోసుకువస్తారు యుద్ధరంగానికి.
యోధుడు ఒక్క ఆయుధాన్నే వాడడం నేర్చుకుంటాడా?
అందమైన మొక్కలు జారిపడకుండా బతకడం నేర్చుకోవా!
ఒకే భక్ష్యం చీదర పుడ్తుంది, రకరకాలు ఆకలినెక్కువ చేస్తాయి.

నాకున్నది నేను వాడుతాను, అయినా అతనిది అతనికిస్తానుగా
నీవే నిర్ణయించు, ఏ ఋణగ్రస్థుడు ఇలా చేయగలుగుతాడో!

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

## 13. మూడుసార్లు విసురు గాలిలోకి ఓక్ భస్మాన్ని

**(Thrice toss these Oaken ashes in the air)**

మూడుసార్లు విసురు గాలిలోకి ఈ ఓక్ భస్మాన్ని
మూడుసార్లు కూర్చో మౌనంగా ఈ మాయల కుర్చీలో
మూడు, మూడు సార్లు ముడివేయి ఈ ప్రేమ ముడిని
మృదువుగా గుసగుసలాడు ఆమెకిష్టమా, లేదా –అని.

వెళ్లు, ఈ విషపు పొదలను కాల్చివేయి నీలిమంటలతో
ఈ కీచుమనే గుడ్లగూబ ఈకల్ని, గుచ్చుకునే ముండ్లకంపల్ని
మరణించినవాడి సమాధి పక్కన పోగైన సైప్రస్ పొదల్ని
నీ చింతలకు, భయాలకు ఒక ముగింపు ఉండనీ.

అప్పుడు, స్వాగతం, దేవకన్యలారా, నాతో నాట్యం చేయరండి.
ఆమె హృదయాన్ని మీ శ్రావ్య సంగీతంతో కరిగించండి.
నేను కనుగొన్న ఆకర్షణలన్నీ వృధా అయినాయి.
తన కనులతో ధ్వంసం చేయగల నేర్పు ఆమెకున్నది.

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

# 14. పరిపక్వపు ఛెర్రీ

## (Cherry Ripe)

'Cherry ripe, Cherry ripe, Ripe I cry
Full and fair ones, Come and buy'

ఆమె వదనంలో ఒక పూలవనం
గులాబీలు, లిల్లీలు పెరిగే స్థలం
అది స్వర్గలోకపు నందనోద్యానవనం
అన్ని మధుర ఫలాలు ప్రవహించే ప్రదేశం
ఎవరూ కొనలేని ఛెర్రీలు పెరుగుతాయక్కడ
పక్వం చెంది తమకుతామే అరిచేంత వరకూ

ఆ ఛెర్రీలు అందంగా అమరి ఉంటాయి
తూర్పుదేశపు ముత్యాల రెండు వరుసలుగా
ఆమె అందంగా ప్రేమగా నవ్వుతున్నపుడు
కనిపిస్తాయివి మంచు కప్పిన గులాబి మొగ్గలుగా
అయినా వాటిని ఏ యువరాజూ, ప్రభువూ కొనలేడు
పక్వం చెంది తమకు తామే అరిచేంత వరకూ!

దేవదూతల రక్షణలో ఉన్నట్లుంటాయి ఆమె నేత్రాలు.
ఎక్కుపెట్టిన ధనుస్సుల్లా ఉంటాయి ఆమె కనుబొమలు
గుచ్చుకుపోయే భృకుటి ముడుల్తో చంపేట్లు బెదిరిస్తూ
కనులతోనో, హస్తాలతోనో చేస్తాయి ప్రయత్నాలు.
ఆ పవిత్రమైన ఛెర్రీలు దగ్గరకు రానేరావు,
పక్వం చెంది తమకుతామే అరిచేంత వరకూ?

**– థామస్ కాంపియాన్**
**(Thomas Campion 1567-1620)**

---

కాంపియన్ పుస్తకం– Fourth Book of Airs (1617) లో ప్రచురింపబడినది. ఆరోజుల్లో ఛెర్రీపళ్లు అమ్మే వీధి వ్యాపారస్తుల ఛెర్రీ–రైప్, ఛెర్రీ–రైప్ అనే అరుపుల్ని కవి తన ప్రియురాలి పెదవుల్తో పోల్చి వ్రాసిన అద్భుత గీతమిది. Jonson's - The New Cry Mr Erskine, Herrick వ్రాసిన Cherry-ripe కవితలు కూడ ఈ అంశంపై వ్రాయబడినవే.

# 15. తిరస్కరించబడిన ప్రేమలో సామరస్యం

## (Mediocrity in Love Rejected)

నాకు మరింత ప్రేమనివ్వు, లేదా మరింత తిరస్కారాన్ని,
        అత్యుష్ణమైనా, అతిశీతల ప్రదేశమైనా,
నాబాధలోకి సరిసమానమైన ఉపశమనాన్ని,
        సమశీతోష్ణస్థితి నాకు లాభించదు.
ప్రేమైనా, ద్వేషమైనా ఉండాల్సిందే తీవ్రంగా
ప్రశాంతత కన్నా అదే మధురమైనది నాకు.

నాకు తుఫాను నివ్వు, అది ప్రేమైనా సరే
        స్వర్ణపు జల్లులో 'డానే' కన్యకులా
నేను ఈదుతాను సంతోషంలో, అది
        తృణీకారంగా ఋజువైనా, ఆ ప్రవాహం
మింగేస్తుంది నా రాబందు ఆశలను; స్వర్గాన్ని
        పొంది ఉన్నవాడే, నరకాన్ని విడుదల చేయగలడు.
నా ఆనందాలకు శిఖరమై రా, లేదా నా బాధను నయం చేయి,
నాకు మరింత ప్రేమనివ్వు, లేదా మరింత తిరస్కారాన్ని.

**– థామస్ కారీ**
**(Thomas Carew 1594-1640)**

# 16. చంచలురాలైన ప్రియురాలికి

## (To my inconstant Mistress)

ఎప్పుడైతే నీవు, నన్ను బహిష్కరించావో
నా ప్రేమ యొక్క ఆనందాలన్నిటినీ, చూస్తావు.
దాని పూర్తి బహుమతిని, ఘనమైన విధి వ్రాతను.
నా ప్రగాఢ విశ్వాసం కొనుక్కుంటుంది నన్ను.
నీ చంచలత్వాన్ని శపిస్తుంది తీవ్రంగాను.

నీ చేయికన్నా అందమైనది నయం చేస్తుంది.
నీ అబద్ధపు ప్రమాణాలు గాయం చేసిన నా హృదయాన్ని,
నా ఆత్మకు, మరింత స్వచ్ఛమైన ఆత్మ
నీ ఆత్మకన్నా గొప్పది, ప్రేమ హస్తంతో నన్ను బంధించగా,
రెండూ సమాన కీర్తితో ధరిస్తాయి కిరీటాలు.

అప్పుడు నీవు విలపిస్తావు, బతిమలాడ్తావు, ఫిర్యాదు
చేస్తావు, ప్రేమకు, ఒకప్పుడు నేను నీకు చేసినట్లు;
నీ కన్నీళ్లన్నీ వృధా అయినాక సొంతం,
అప్పటి నా కన్నీళ్లలా, నీవు అభిశంసించబడతావు
నీ బూటకపు శపథాలకు, ప్రమాణాలకు!

**– థామస్ కారీ**
**(Thomas Carew 1594-1640)**

# 17. తిరిగి ఇవ్వబడిన తిరస్కారం

## (Disdain Returned)

గులాబీ బుగ్గలను ప్రేమించేవాడు,
లేదా పగడాల అధరాలను మెచ్చుకునేవాడు,
లేదా తారల వంటి కనులకై అన్వేషించేవాడు,
తనలోని అగ్నులకై సమిధలను వెదుకుతాడు;
కాలం వీటిని శిధిలం చేస్తుంది,
అతడి అగ్నులూ చల్లబడిపోతాయి.

కాని, మృదువై, స్థిరత్వంగల మనసు,
నెమ్మదైన ఆలోచనలు, ప్రశాంతపు కోరికలు,
సరిసమాన ప్రేమతో కలిసిన హృదయాలు,
వెలిగిస్తాయి ఎప్పటికీ ఆరని అగ్నులను;
అవి లేని చోట్లను నేను ద్వేషిస్తాను,
అందమైన బుగ్గలను, పెదవులను, కళ్లను.

కన్నీరు కార్చకు, సెలియా, ఇప్పుడు గెలుస్తుంది,
తిరిగి రావాలని, నా హృదయం, నిశ్చయించుకున్నది,
నేను నీ ఆత్మను లోలోపలకు శోధించాను,
గర్వం, తిరస్కారం తప్ప నాకింకేమీ కనిపించలేదు;
నేను నీ కళలను నేర్చుకున్నాను, ఇప్పుడు,
నేనూ నీలా ఏవగించుకోగలను.
ఏదో శక్తి, నా ప్రతీకారంలో, తెలియజేసింది, ఆ ప్రేమను
ఆమెకు, ఓడ మునిగినా నేను ఒడ్డు చేరినాను.

– థామస్ కారీ
**(Thomas Carew 1594-1640)**

# 18. నేను ప్రేమిస్తానని ఆశపడిన యువతికి

## (To a lady that desired I would love her)

ఇప్పుడు నీవు నాకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చావు, ప్రేమించడానికి,
నీవేం చేస్తావిప్పుడు?
నేను నీ అంతులేని ఆనందాన్నా, లేక కాలక్షేపపు కదలికనా,
నేను ఇతరులను ఆశపెడ్తుంటే?
నీవు నన్ను హింసిస్తూ, అసహ్యిస్తూ, ప్రేమిస్తావు కూడానా?

ప్రతి మామూలు అందగత్తె కూడా ఏవగించుకోగలదు, మరి నేను,
నీవు ద్వేషిస్తున్నా,
నీ అంగీకారం లేకుండా చూడగలను, మరణించగలను.
మంచి అంతిమ గమ్యాన్ని నాకివ్వు.
సులభంగా నాశనం చేయగలిగినది, నీవు సృష్టించగలవుగా!

అప్పుడు అంగీకారాన్నివ్వు, నేను ప్రేమించడానికి, నన్నూ ప్రేమించు
ఏదో ప్రణాళికతో కాదు
పైకి ఎదిగేందుకు; ప్రేమచేత శపించబడిన తిరుగుబాటుదార్లు
చేసినట్లు, బలహీనమైన కవులు గొణిగినట్లు,
వెక్కివెక్కి ఏడ్చిన కళ్లు వాళ్ల అందానికి కీర్తిని చేర్చినట్లు-

దుఃఖమనేది చిన్ని నీటిగుంట, స్పష్టంగా ప్రతిఫలించదు
నీ అందమైన కిరణాలను;
ఆనందాలు స్వచ్ఛమైన ప్రవాహాలు, నీ కనులు కనిపిస్తాయి
విచారపు పొరలలో వ్యాకులంగా.
చిరునవ్వుల సంఖ్యలలో అవి పొగడ్తలతో ప్రకాశిస్తాయి.

నీ అందాన్ని వర్ణించడానికి, ఈ పదాల్ని వాడలేను
గాయాలు, జ్వాలలు, బాణాలు
నీ కనుబొమలలో తుఫానులు, నీ శిరోజాలలో వలలు,
నీ అంగాంగ వర్ణనకు దొంగ పోలికలు తేలేను
లేదా, బందీ చేయబడిన హృదయాలను మోసం చేయలేను, హింసించలేను.

నేను నీ కనులను ఉదయభానుడిలా ప్రకాశింపచేయగలను
కోమలంగా, అందంగా
నీ కనుబొమలను స్ఫటికాలంత మృదువుగా, శుభ్రంగా,
నీ విరబోసుకుని ఉన్న జుట్టును
గాలిలోని ప్రశాంత ప్రదేశంలా ప్రవహింపజేయగలను.

సౌభాగ్యవంతమైన ప్రకృతి ప్రదేశమా! కవులకు నిధీ!
నేను నీ అందాలను అలంకరించడానికి
కాలాన్ని వెచ్చిస్తాను, నీ ఆనందపు గనిలో
సరిసమానమైన కృతజ్ఞతలతో
తాళాన్ని తీస్తాను, మనం ఒకరినొకరిని ఆశీర్వదిద్దాం.

**– థామస్ కారీ**
**(Thomas Carew 1594-1640)**

# 19. అమలిన శృంగారపు ప్రేమకాదు

**(No Platonic Love)**

ఇక చెప్పకు నాకు మనసులు కౌగిలించుకునే మనసుల గురించి
హృదయాల పరస్పర మార్పిడి గురించి,
ఆత్మలు ఆత్మలను కలుస్తాయని, గాలి గాలితో కలిసినట్లు,
తమ అతి పలుచని భాగాలను కలుపుతాయని;
రెండు దేహరహిత అంతస్తత్వాలు ముద్దాడుకుంటాయని,
అప్పుడు, దేవదూతల్లా, మెలికలు తిరుగుతూ బ్రహ్మానందాన్ని పొందుతాయని.

నేనూ ఒకప్పుడు అలాగే తలపోసాను
ఈ పలుచని ప్రేమను అభ్యసించాలని
నేను శృంగారం నుంచి, ఆత్మలోకి, ఆత్మ నుంచి ఆలోచనలోకి
మెట్లెక్కి, అక్కడ నుంచీ పోవాలని ఆలోచిస్తున్నాను.
తలకిందులుగా ఆలోచనలోంచి ఆత్మలోకి, అప్పుడు
ఆత్మనుంచి శృంగారంలోకి మరల దిగివచ్చాను.

కొంతమంది పట్టుసడలని వాళ్లు ఉపవాసాలు నటిస్తారు
రహస్యంగా ఎంతోకొంత మెక్కుతారు
అలాగే ప్రేమికులు తమ ఆత్మలు కలిసాయని చెప్పేవాళ్లు
దేహాలను జతచేస్తారు ఎవరూ చూడనపుడు,
నాకు తెలుసు వాళ్లు గొప్పలు చెప్తారు ఆత్మల పరిభాషపై
అయినా వాళ్లు దేహాల మార్గంలోనే కలుస్తారు.

రా, నేను నిన్ను మోసం చేయబోను, అలా ఆకాశంలో
ఏరియల్‌లా ఆ గాలి తిరుగుళ్లు వృధా.
అదంతా యువ వారసులు, రసవాదులు దారితప్పి
తమ ధనాన్ని, కాలాన్ని వృధా చేస్తారు ముందు.
అలా శాశ్వతంగా ధనవంతులు కావాలనే వెదకులాటలో
వాళ్లు కనుగొంటారు వాళ్ల దురదకు కాస్త మందు.

**- విలియం కార్ట్‌రైట్**
**(William Cartwright 1611-1643)**

# 20. పాలు పితికే వేళలో-

## (The Milking Hour)

తక్కువ సమయమున్న పగటిరోజున సూర్యుడు
          పెరిగాడు గుండ్రటి బల్లలా
సుదూరపు పొగమంచు ఆవిరిలో
          నేలమీదకు వంగినట్లు కనిపించాడు.
అటూ ఇటూ ఊగే పుష్పంలా, మేరీ,
          మృదువుగా ఒప్పుకున్నది
పాలు పితికే వేళను మించి ఉండడానికి
          నాతో కాసేపు మాట్లాడడానికి.

మేము అటూ యిటూ తిరిగాము, దూరంగా ఉన్న
          పట్టణం, దాదాపు మూగగా మౌనం వహించేంతవరకూ
నిశ్శబ్దంగా ఉన్న చెవుల్లోకి ఆ శబ్దం
          బీటిల్ హుంకారమంత చిన్నగా వినిపించేంతవరకూ
ఆమె తన పాలబకెట్లను తలకిందులుగా పడేసి
          ఇద్దరం కూర్చోడానికి సీట్లు తయారుచేసింది.
మేం మాట్లాడుకున్నాం ఆ గోధమరంగు సాయంకాలమంతా
          సవ్వడి చేస్తున్న గోధుమ పొలాల కింద.

ఆమె తన నిశ్వసించే ఆవుల పాలు పితుకుతున్నపుడు
          నేను ఆ ప్రవాహాల పక్కనే కూర్చున్నాను
ఆ సాయంకాలపు ఆనందాలను ఆస్వాదిస్తూ
          మధురమైన స్వప్నంలో ఉన్నట్లుగా

గబ్బిలాలు, గుడ్లగూబలు రాత్రిని కలవడానికి
చెట్ల తొర్రలలోంచి వెళ్లిపోయాయి బయటకు
చివరకు, పూలు కూడా ముడుచుకున్నాయి నిద్రకు,
అయినా, ఆమె మాత్రం అక్కడే తచ్చాడుతున్నది.

పక్కపక్కనే కూర్చుని పారవశ్యంలో అనుకున్నాము.
మా కోర్కెలన్నీ ఒకటే అని.
మేం మాట్లాడుకున్నాము కాలపు వెనక్కిపోయే అలలను
నిట్టూర్చాము అవి వెళ్లిపోవడాన్ని చూసి
మేం మరింత లోతుగా నిట్టూర్చాము
మా వెనకటి ఆనందాలను తలుస్తూ
ఇప్పుడు మాకు తెలిసింది మాకప్పుడే తెలిసుంటే
అదే మా ఆఖరి కలయికని.

**- జాన్‌క్లేర్**
**(John Clare 1793-1864)**

# 21. ఎలా మరచిపోగలను

## (How can I forget)

ప్రేమ వీడ్కోలు గొంతును మరల వినలేదు నేను.
అయినా గుర్తు తెచ్చుకున్నప్పుడల్లా బాధతో వణికిపోతాను.
అటుగా వెళ్తున్నపుడు ఆమె నాతో మాట్లాడిన చోటును చూస్తాను.
పూలు విరుస్తున్నాయి ఆమె రూపాన్ని గుర్తుచేస్తున్నట్లు
ఆమె స్వరం నిష్క్రమించింది, ప్రతి శ్రావ్యమైన స్వరంతోనూ-
ఒక్కక్షణం ప్రేమించబడ్డాను, ఆ తర్వాత అంతా ఒంటరితనం,
ఆమె వెళ్లిపోతుంటే గాలులు ప్రతిధ్వనించాయి- 'వీడ్కోలు' అని
వంగిన గడ్డిపై నిశ్శబ్దంగా ఆమె నడచిపోతుంటే.
అడవి పూలు అంత అందంగా అంతకు ముందు అగుపించలేదు.
మరల కనబడని ఆమెకు వీడ్కోలు చెబుతూ వంచినవి తలలు.
అదే స్థలంలో మరల విరిసినవి అదేరకంగా ఆ అడవిపూలు
సువాసన, రంగు, రూపం చివరకు పేరులో కూడా అదే తీరు.
'ఇక్కడే ఆమె నాకు చెప్పింది వీడ్కోలు, ఇంతవరకూ
ఎవరూ అంత మధురంగా పలుకలేదు- మరి, నేనెలా మరచిపోగలను?

**- జాన్ క్లేర్**
**(John Clare 1793-1864)**

# 22. పాట

## (Song)

నా ప్రేమను చిన్నగా ఉన్నప్పుడే దాచుకున్నాను, నేను
కనీసం ఈగ 'బజ్' మని చేసే ధ్వనినీ భరించలేనంతవరకూ
నా ప్రేమను ఈర్ష్య నుంచి దాచుకున్నాను, నేను
వెలుగు వేపు కూడా చూడలేనంత వరకూ,
కాని, ఆమె జ్ఞాపకాలను ప్రతిచోటా ఉంచాను
ఎక్కడ వికసించి ఉన్న అడవిపూలను చూసినా
నా ప్రియురాలిని ముద్దాడి వీడ్కోలు చెప్పిన చోటున!

నేనామెను కలుసుకున్నాను ఆకుపచ్చని లోయలలో
ఎక్కడైతే మంచుబిందువులు ముత్యాలై అడవి నీలిగంటపూల నలంకరిస్తాయో
నిష్క్రమించిన మలయమారుతం ఆమె నీలికళ్ల వెలుగును ముద్దాడిందో,
తుమ్మెద ముద్దులు కురిపించి వీడ్కోలు పాట పాడి వెళ్లిపోయిందో
ఒక సూర్యకిరణం వెళ్లేదారిని కనుక్కోగలిగిందో
బంగారు గొలుసు ఆమె మెడలో అందంగా కనిపించిందో
అడివి తేనెటీగ మార్మిక గీతమంత రహస్యంగా
ఆమె అక్కడ శయనించింది వేసవి కాలమంతా!

నా ప్రేమను దాచుకున్నాను పొల్లాలో, పట్టణాలలో
చివరికి పిల్లగాలి కూడా నన్ను తాకి పడేసేంత వరకూ!
తుమ్మెదలు ఏవో వీరగాథలు గానం చేస్తున్నట్లనిపించినపుడు
ఈగ చేసే బజ్ ధ్వని మారింది సింహగర్జనగా;
నిశ్శబ్దానికి కూడా దొరికింది నాలుక,
వేసవికాలమంతా నను వెంటాడడానికి,
ఈ ప్రహేళికను ప్రకృతి ఋజువు చేయలేదు,
ఇది రహస్య ప్రేమ తప్ప మరొకటి కాదు, కాబోదు.

– జాన్ క్లేర్
**(John Clare 1793-1864)**

# 23. గడ్డకట్టిన హృదయం

## (The Frozen Heart)

నేను గడ్డకట్టాను, గడ్డకట్టాను నేను, నాలో ఏమీలేదు
ఇప్పుడు మంచు తప్ప; హిమశకలాలు మినహా
దయ ఉంచి సలహాయివ్వు
ఈ మంచునెలా వేడిచేయాలో, ఎలా కరిగించాలో
అవసరమైతే అగ్నిజ్వాలల్ని తాగుతాను, అప్పటికయినా
ప్రేమ తప్ప  ఇంకేదీ నన్ను చేయలేదు కోమలంగా.
అట్లా అయితే నేనీ మంచును హిమ శకలాల్నే ఉంచుకుంటాను
ప్రేమతో వేడిచేయబడడానికి, కరిగించబడడానికి.

# 24. బూటులేసులు కట్టడం

## (The Shoe tying)

'ఏంథియా' నన్ను తన బూటుల్ని కట్టమంది.
నేను కట్టాను; కడ్తూ పాదపు అంచుల్ని ముద్దాడాను.
అలా మోకాళ్లవరకూ వెళ్లేవాడినే
ఆమె వాలుచూపు మెరుపు నన్ను చివాట్లు పెట్టకపోతే.

**– రాబర్ట్ హెర్రిక్**

**(Robert Herrick 1591-1674)**

# 25. ప్రేమలో అసహ్యకరమైనదేదీ ఉండదు

## (No Loathsomeness in Love)

నా ఊహలను నేను సమర్థిస్తాను,
ప్రేమలో అయిష్టమేదీ ఉండదు;
నా ప్రియురాలు పొట్టి అయినా పొడుగయినా,
పూర్తిగా వికృతరూపి అయినా;
ఎకరం ముక్కు ఉన్న వాళ్లలో
ఆమె ఒక వ్యక్తిగా ఉన్నా
ఆమె నుదురు, ఆమె నేత్రాలు
అసంగతాలతో, బుడిపెలతో నిండి ఉన్నా
బుగ్గలు గుంటలుపడి లోనికి పోయినా
వాటిలోంచి ఆమె నాలుక కనబడుతున్నా,
ఆమె పెదవులు వేలాడబడుతున్నా, అలా ఉన్నా,
ఆమె దంతాలు నల్లగా, కాటుకలా ఉన్నా,
జుట్టు పలచగా ఉన్నా, అసలు లేకున్నా,
ఆమె నాకు ఉత్తమస్త్రీ, స్త్రీలలో తిలకం.
**She is to me a Paragon.**

# 25 (బి). రోతపుట్టే ముద్దులు

## (Kisses Loathsome)

జిగట ముద్దులంటే నాకు రోత,
(అది కలుగజేస్తుంది ఏవగింపు, ఉక్కబోత!)
పెదాలపై మృదుస్పర్శ సంతోషమే
కాని, పెనవేసుకోవడం నాకు నచ్చదు.
లొంగిపోయినప్పుడు తీసుకుంటానేమో, కాని,
లోపలికి చొచ్చుకుపోయే నాలుక నాకయిష్టం.
పొడిచే కర్రకు అక్కడేం పని,
బిరుసుదనమంతా ఇంకెక్కడో ఉన్నపుడు?

– రాబర్ట్ హెర్రిక్ (**Robert Herrick 1591-1674**)

# 26. ద్రాక్ష తీగె

## (The Vine)

నేను కలగన్నాను, ఈ నశించే దేహం
ఒక తీగెగా రూపాంతరం చెందడాన్ని,
అటూ ఇటూ అన్నిదిక్కులకు పాకుతూ
నా లావణ్యవతి 'ల్యూసియా'ను వశపరచుకున్నది
నేను తలపోసాను, ఆమె పొడవైన చిన్నికాళ్లను, తొడలను
నా చిరుతీగెలతో చుట్టుకుని, ఆశ్చర్యపరచానని.
ఆమె పొట్ట, పిరుదులు, ఆమె నడుము
నా మెత్తని నరాలు కౌగిలించుకున్నాయని
ఆమె తలకు సమీపంలో నేను తన్నుకులాడుతూ,
ఆకుల వెనుక దాగివున్న అందమైన పూలగుత్తులతో
ఆమె కపోలాలను స్పృశిస్తున్నానని-

అప్పుడు నా 'ల్యూసియా' నాకు కనిపిస్తుంది.
లత ఆక్రమించుకున్న యువకుడైన 'బాకస్'లా.
నా ముంగురులు ఆమె మెడలో పాకుతుండగా
చేతులు హస్తాలు నన్ను చుట్టుకోగా
ఆమె స్వేచ్ఛగా కదలలేక
(అన్ని భాగాలు ఆమెనొక బందీని చేసాయి)
ఎప్పుడైతే నేను నా ఆకులతో పాకుతూ
కన్యలు ఎవర్నీ చూడనీయని భాగాలను దాచబోయినపుడు
అశ్వరమైన ఆనందాలు అలలుగా నన్ను అలంకరించగా
అటువంటి అలౌకిక ఊహలతో నేను మేలుకున్నాను
కనుగొన్నాను, (నన్ను), ఈ మాంసపు శరీరంతో-
మోడులా ఎక్కువగా, తరువాత కాస్త తీగెగా,
**More like a stock, Then like a Vine.**

– రాబర్ట్ హెర్రిక్
**(Robert Herrick 1591-1674)**

# 27. ప్రేమ అన్నిటినీ పరిమళభరితం గావిస్తుంది

## (Love Perfumes all parts)

నేను 'ఏంథియా' వక్షోజాలను ముద్దాడినపుడు
అక్కడ ఆఘ్రాణిస్తాను ఫీనిక్స్ గూటిని.
ఆమె పెదాలలో, సువాసన ద్రవ్యాల
పూజామందిరాన్ని, నిశ్వసిస్తాను నేను.
ఆమె హస్తాలు, తొడలు, కాళ్లు, చేతులు
అన్నీ సుగంధ పరిమళ భరితాలే.
'ఐసిస్' దేవతకూడా పంపించలేదు
తననుంచీ అంతకన్నా ఎక్కువ కస్తూరినీ, సాంబ్రాణినీ.
'జునో' దేవతైనా అంత తియ్యగా ఉండదు
'జోవ్' దేవేంద్రుడితో శయనించేప్పుడు –ఆమెకన్నా!

**– రాబర్ట్ హెర్రిక్**
**(Robert Herrick 1591-1674)**

# 28. జూలియా

## (Julia)

### ఆమె కాళ్లు (Her Legs)

సంతోషంతో నేను ముద్దాడే జూలియా కోమలమైన కాళ్లు.
తెల్లగా, వెంట్రుకలు లేకుండా ఉండే శ్వేతాండపు ఆనవాళ్లు.

### తాజా జున్ను, మీగడ (Fresh Cheese and Cream)

తాజా జున్ను, మీగడ కావాలా నీకు?
జూలియా వక్షోజాలు నీకిస్తాయవి
ఇంకా కావాలా, ప్రతి చనుమొన అరుస్తుంది,
నీ మీగడలోకి, ఇవిగో 'స్ట్రాబెర్రీలని'!

### జూలియా వస్త్రాలు (Upon Julia's Clothes)

సిల్కు బట్టలు తొడుక్కుని నా జూలియా పోతున్నది.
అప్పుడు, అప్పుడు (నేననుకుంటున్నాను)
ఎంత తియ్యగా ప్రవహిస్తున్నది
ఆమె దుస్తులు కరిగిన ప్రవాహం!

ఆ తరువాత, నా చూపుల్ని అటు మరల్చి
చూసినప్పుడు ఆ ధైర్యపు కంపనాలు
అన్నివేపులా స్వేచ్ఛగా తరంగాల్లా
ఓహ్, నన్ను మురిపిస్తుంది ఆ మెరుపుల ప్రకాశం!

**– రాబర్ట్ హెర్రిక్**

**(Robert Herrick 1591-1674)**

# 29. ప్రేమపైన

## (Upon Love)

ప్రేమ నన్ను ఓ నిశ్శబ్ద వనంలోకి తీసుకువచ్చింది.
అక్కడ ఒక చెట్టును చూపించింది.
ప్రేమకోసం కొందరు అక్కడ ఉరివేసుకున్నారు.
నాకూ ఒక తాడునిచ్చింది.

ఆ ఉరితాడు సిల్కు, బంగారాలతో చేయబడినది.
ఉరివేసుకున్నతడు నా మెడలోకి చేరుకున్నాడు.
అలా కాకున్నా, నాజూకైన వాటితో
నన్ను ఆకర్షించుకునేవాడు.

అప్పుడు మెడపట్టి గురించి చెప్పినాడు
ఇంకా, ఇంకా చెప్పినాడు, తాను వేసే
జారుముడి ఎంత కీర్తిగల అంతాన్నిస్తుందో
ప్రేమ ఎలా తీసుకున్నదో అతడి మరణాన్ని.

అదంతా ఒక కల; కాని నేను
నిజంగా అక్కడే ఒంటరిగా ఉంటే
నా విశృంఖల భయాలు, ప్రేమలో, చూసేవి
నా ఉరిదీయబడడాన్ని, మరణాన్ని.

– రాబర్ట్ హెర్రిక్
**(Robert Herrick 1591-1674)**

# 30. నా హృదయం వధింపబడింది...

## (My Heart Was Slain...)

నా హృదయం వధింపబడింది, ఎవరో కాదు, నీవూ నేనూ;
ఈ హత్య చేసిందెవరనుకోవాలి నేను?
చుట్టుపక్కల ఎవరూ లేరు, నీవు తప్ప,
నేనున్నాను, దానిని చంపే దోషమంటక.

దానినదే చంపుకున్నది; తీర్పు స్పష్టంగా కనిపిస్తున్నది.
మృతుడిని వదిలేయి, నేను సహాయకుడిని కాదు.
బాగు, బాగు, అది నీవు ఋజువు చేస్తావు
గొప్ప సాక్ష్యం ఆధారాన్ని తెస్తుంది.

కాని, ఓహ్, చూడు, చూడు, మనమింకా శోధించనవసరం లేదు.
నీ పెదాలపై కనిపిస్తున్నాయి రక్తవర్ణపు బిందువులు
నీ కనులలో కనిపిస్తున్నాడు హత్యచేసిన బాలుడు
అతడు చేసిన గాయానికి నీ బుగ్గలింకా పాలిపోయే ఉన్నాయి.

వీటిని బట్టి నేను చూస్తున్నాను, ఇవి గడచి ఎన్నాళ్లైనా
స్వర్గం, కడపటికి కనుగొంటుంది హత్యా రహస్యాన్ని!

**– మైఖేల్ డ్రేటన్**
**(Michael Drayton 1563-1631)**

# 31. నేను కాదు తప్ప ఇంకేమీ లేదు

## (Nothing but no and I, and I and no)

నేను మరియు కాదు తప్ప ఇంకేమీ లేదు, నేను మరియు కాదు
మరి ఎందుకు నీవిలా వింతగా సమాధానమిస్తున్నావు?
నేను చెబుతున్నాను, సరేనా, నాకా సమాధానం వద్దు.
ఈ స్పష్టమైన కాదు, కాదనే నేను.
నేనంటాను, నేను ప్రేమిస్తున్నాను, నీవు చాతుర్యంగా అంటావు 'నేనూ'!
నేనంటాను, నీవు ప్రేమిస్తున్నావు, నీవు బయటకంటావు– కాదు.
నేనంటాను, నేను చచ్చిపోతానని, నీవు ప్రతిధ్వనిస్తావు– 'నేనూ'–
నన్ను రక్షించు అని ఏడుస్తాను, నీవు నిట్టూరుస్తూ అంటావు– 'కాదు'
దుఃఖమూ, నేనూ తప్ప ఇంకేమీ లేవా నేనూ, కాదు,
నేను లేను, నేనున్నానా, ఇంక నాకేమీ లేకుంటే!
ఇక సమాధానమివ్వకు, మౌనం సమాధానమివ్వనీ,
నాకు కావాల్సింది నన్నే స్వయంగా తీసుకోనివ్వు.

కాదు మరియు నేను, నాతోనూ నీతోనూ, అప్పుడు
సమాధానమివ్వు, కాదు మరియు నేను, నేను మరియు కాదు.

– మైఖేల్ డ్రేటన్
(Michael Drayton 1563-1631)

## 32. ఎన్ని నికృష్ట, మూర్ఖ, వర్ణచిత్రాలు

**(How many Paltry, Foolish, Painted things)**

ఎన్ని పనికిమాలిన, తెలివితక్కువ, రంగుల చిత్రాలు,
ప్రతి వీధిలోనూ, వాహనాల్లోనూ బాధపెడ్తూ;
మరచిపోబడతాయి, ఏ కవీ గానం చేయడు వాటిని,
ఇక్కడ అవి వాటి కాగితాల చుట్టల్లో భద్రమే,
వాటికి శాశ్వతత్వాన్ని నేనెక్కడ ఇవ్వగలను,
ఈరోజుల్లో ఇంకేమీ మిగలని చోటున;
ఇకముందు మహారాణులు ఆనందంగా నివసిస్తారు.
అవసరం లేని పొగడ్తల దానధర్మాలతో;
కన్యలు, వివాహిత స్త్రీలు, ఈ కవితలను చదివి
ఈ కథలతో ఎంతో ఎంతో ఆనందిస్తారు.
ఆ రోజుల్లో ఉండనందుకు కాసేపు దుఃఖిస్తారు
మిమ్మల్ని చూసాక, వారి ఘనతను పెంచుతారు,

మీరు మామూలు గుంపుకన్నా పైన ఎగుర్తారు.
నా శాశ్వత పాటలో చిరకాలం జీవిస్తారు.

– మైఖేల్ డ్రేటన్
**(Michael Drayton 1563-1631)**

## 33. దుష్ట భూతంలా నీ అందం నన్నింకా వెంటాడుతున్నది

**(An evil spirit your beauty haunts me still)**

దుష్ట భూతంలా నీ అందం నన్నింకా వెంటాడుతున్నది.
అది (అయ్యో) నన్ను దీర్ఘకాలం ఆవహించినది.
ప్రతి చెడుకు నన్ను ప్రేరేపించకుండా ఆగింది కాదు.
ఒక్కటంటే ఒక్క నిముషమైనా నాకు విశ్రాంతి ఇచ్చింది లేదు.
నాలో అది మాట్లాడ్తుంది, నేను నిద్రపోయినా, మేల్కొని ఉన్నా
ఏదోరకంగా దానిని తరిమివేయాలనుకున్నా, అది,
కనీవినని కష్టాలతో పగతీర్చుకుంటుంది నాపై.

నన్ను చిత్రహింసలు పెడ్తుంది అతితీవ్రంగా
నా ముఖానికెదురుగా నిలబెడ్తుంది నా నిరాశలను.
వెంటనే చావమని తొందరపెడ్తుంది నన్ను
ఇప్పుడు నన్ను నా కన్నీళ్లలో మునగమంటున్నది
దీర్ఘ నిశ్వాసాలలో నా ఊపిరిని విడిచిపెట్టమంటున్నది.
అలా, ప్రతి చెడునూ, నన్నింకా అది ప్రేరేపిస్తున్నదీ సమయం,
ఈ మంచి దుష్ట భూతం, మధురమైన దేవదూతాదెయ్యం!

**– మైఖేల్ డ్రేటన్**
**(Michael Drayton 1563-1631)**

# 34. ఇంకెటువంటి సహాయమూ లేదు...

## (Since there is no help...)

ఇంకెటువంటి సహాయమూ లేదు, కనుక, రా ముద్దాడి విడిపోదాం!
వద్దా, నా పని అయిపోయింది, ఇక నానుంచీ నీకేమీ దక్కదు,
నేను సంతోషిస్తున్నా, సంతోషం నిండిన హృదయంతో,
చాలా స్వచ్ఛంగా, శుభ్రంగా, నన్ను నేను విడుదల చేస్తున్నా

చేతులు కలుపు ఎప్పటికీ, రద్దు చేయి మన ప్రమాణాలను.
మరల మనమే కాలంలోనన్నా కలుసుకుంటే,
అది మన ఇరువురి కనుబొమలపై కనబడకుండును గాక,
మనలో ఇంకా పాత ప్రేమ లేశమైనా మిగిలుందని.

ఇప్పుడు ఈ ఆఖరి ఎగశ్వాసలో, ప్రేమ కొత్త ఊపిరితో
అతడి నాడి పడిపోతున్నపుడు, ఉద్వేగపు మాట పడిపోయినప్పుడు
మరణశయ్య పక్కనే విశ్వాసం మోకాళ్లపై కూర్చుని ఉన్నపుడు
అమాయకత్వం అతడి కన్నులను మూస్తున్నపుడు,

ఇప్పుడైనా, అందరూ అతడిపై ఆశ వదులుకున్నాకైనా సరే!
నీవు తలచుకుంటే, మృత్యువు నుంచి జీవనానికి, తీసుకురాగలవు అతడిని.

**– మైఖేల్ డ్రేటన్**
**(Michael Drayton 1563-1631)**

# 35. ప్రేమికుడి జోలపాట

## (The lullaby of a Lover)

జోలపాట పాడవా, అందరు ఆడవాళ్లలా,
పసిపాపలను వాళ్లు నిద్రబుచ్చినట్లు,
నేను కూడా పాడగలను జోలపాటను,
బాగా పాడగలిగిన ఆడవాళ్లలా;
జోలపాటతో పసిపాపలు నిద్రిస్తారు
నేను గనుక ఏదో మాయ చేయకపోతే
నా దగ్గరున్నారు ఎందరో చపలులైన శిశువులు
నిద్రపుచ్చాలి వారినందరినీ జోలపాటతో

జోలపాట, నా యవ్వనపు సంవత్సరాలకు
ఇప్పుడిది నిద్రపోయే సమయము
వంపుల వయసుకు, నెరసిన వెంట్రుకలకు
నా తలలో పొందాయవి ఆశ్రయము
జోలపాటతో, ఇప్పుడు, యవ్వనమా, నిద్రపో
లాలిపాటతో తృప్తిపడి నిదురించుము జోజో!
ధైర్యం భయపడుతూ వస్తున్నది వెనుకగా
నిదురపో, హాయిగా, మనసు నిన్ను మాయచేయగా.

జోలపాట, నా చూసే కనులకు
దూరంగా వేగంగా చూడడానికి అలవాటు పడినందుకు
ఏ అద్దమైనా చాలు నాకు
నా ముఖంపైని ముడతలను చూపేందుకు.
జోలపాటతో, ఇప్పుడు, కన్నుగొట్టు ఒకసారి!
లాలిపాటతో నీ చూపులు మాయ చేస్తాయీసారి.
ఏ అందమైన వదనమూ, వెలిగే సౌందర్యమూ
వృధా ఆనందాలతో నిన్ను వశపరచుకోనీకుము.

జోలపాట, నా చపలమైన సంకల్పానికి
నా ఆలోచనలను ఏలుగాక సహేతుక కారణాన్ని
నైపుణ్యంతో కనుగొనడానికి ఆలస్యమైనా
నీ ఊహల్ని కొన్నాను ఎంతో ప్రేమతోని.
జోలపాటతో నీవు పొందుము శాంతి.
లాలిపాటతో తొలగును సందేహపు భ్రాంతి.
దీనిని నమ్మేందుకు, కాసేపు నిద్రపో నీవు
నా దేహమప్పుడు మన్నిస్తుంది నీ ఆజ్ఞను.

జోలపాట అందుకో నా ప్రియ బాలుడా!
నా చిన్ని రాబిన్, నిద్రపో నీవు
వయసు శీతలమైనది, బిడియం లేనిది
నీ నాణేనికి దగ్గరగా ఉండు, అదే సరైనది.
జోలపాటతో నీకు కలుగును సంతృప్తి
లాలిపాటతో సడలుతుంది వాంఛల శక్తి.
ఎక్కువ ధనమున్నవారు చెల్లిస్తారు పైకం
పేదవాడివి నీవు, ఆ ఖర్చుకుండు దూరం.

జోలపాటలు నా యవ్వనానికి, నా కనులకు
నా సంకల్పానికి, నా వాటికి, అన్నిటికీ
ఇక నేను కొత్తవాటికి ఆలస్యం చేయను
బాధను ఆహ్వానిస్తాను, ఆనందాల్ని పోనిస్తాను
జోలపాటతో నీకు చెబుతాను వీడ్కోలు
లాలిపాటతో మాయచేస్తాయి నీ స్వప్నాలు.
నీవు మెలకువ కన్నుతో వేచి చూడగానే
గుర్తుతెచ్చుకో అప్పుడు ఈ జోలపాటను.

**– జార్జి గస్కాయిని**
**(George Gascoigne 1542-1577)**

# 36. అలాగే చేస్తాను, అయితే ఏమిటి?

## (And it I did, What then?)

–'నేను అలాగే చేస్తాను, అయితే ఏమిటి?
అంటే నన్ను దుఃఖపెడ్తానంటావా
సముద్రం నిండా చేపలున్నాయి సరిపడినన్ని
అంతకంటే ఎక్కువ ఎవరికేం కావాలి?'–
అన్నది ఒకసారి నా ప్రియురాలు.
ఆశ్చర్యంతో నిండిపోయింది నా మనసు,
అప్పటికి మొలకెత్తింది ఓ ప్రశ్న,
నా బుర్ర పగులగొట్టుకునేందుకు!
నేను సమాధానమిచ్చాను ఎట్టకేలకు
–'ప్రతి జాలరి అనుకుంటాడు
ప్రతి సముద్రం ప్రతి అలా
తాను చేపలు పట్టుకోడానికని'–
నేనూ అలానే చేసాను నిష్ఫలంగా
కాని అలా కాదేమో
అటువంటిది చేపలకు లాభమేమో
నాకు మాత్రం మిగిలింది నష్టం.
అటువంటి అదృష్టం, నష్టంతో
నేను సంతృప్తి పడతాను.
కాలం మారి కొన్ని అలలు కొయ్యపలకపైని
జాలరులను బయటకు విసిరేంత వరకూ.
అప్పుడు వాళ్లు ఇసుకలో కూరుకుపోయినప్పుడు
ప్రతి మనిషీ చూడవచ్చు
నేను, చప్పట్లు కొడుతూ నవ్వుతాను
ఇప్పుడు వాళ్లు నాకు చేస్తున్నట్లు'–

– జార్జి గస్కోయిని
**(George Gascoigne 1542-1577)**

## 37. నేనెందుకు వ్రాయను కవిత్వం గురించి

**(Why I write not of Love)**

ప్రేమ నాటకంలో కొంతభాగం మరల తప్పక నటించాల్సిందే
అతడిని నా కవితా వాక్యాలలో బంధించాలనుకున్నాను
దానిని గ్రహించగానే, వెళ్లిపోయాడతడు, ఇలా అంటూ
కవులు నన్ను కటకటాల వెనక పెట్టగలుగుతారా?
**Can Poets hope to fetter me?**
ఒకసారి వాళ్లు అంగారక గ్రహాన్ని, నా మాతృమూర్తిని
వాళ్ల వలలో పట్టుకున్నారు, సరే,
నేను నా ఈ రెక్కలను ఊరికే తొడుక్కోలేదు.
ఈ రెక్కలతోనే అతడు ఎగిరిపోయాడు, మరల
అతడిని నా కవిత్వంలోకి తీసుకురాలేకపోయాను,
ఎన్ని రకాలుగా ప్రయత్నించినా, ఆశ్చర్యపడకు
అప్పటి నుంచి నా అంకెలు శీతలమైనాయి
ప్రేమ ఎగిరిపోయినాక, వృద్ధుడినైనాను నేను.
**When Love is fled, and I grow old.**

**- బెన్ జాన్సన్**
**(Ben Jonson 1572-1637)**

# 38. ఇసుక గడియారం

## (The Hour - Glass)

ఈ కాస్త ఇసుక ధూళిని గమనించు
ఈ గాజుకుప్పెలో పడుతున్నదానిని
కదుల్తున్న రేణువులు, అణువులు;
నీవు నమ్మగలవా ఈ దుమ్మూ
ఒకప్పుడు ఎంతో
ప్రేమించబడిన దేహానిదని!
తన ప్రియురాలి మంటలో, శలభంలా ఆడుతూ
ఆమె చూపుకు అంగారమైనాడని?
అవును, మృత్యువులోనూ, జీవితంలోలా
ఆశీర్వదింపబడలేదు, బయటకు
చెప్పుకోడానికి, అందుకే
ప్రేమికుల బూడిదకు కూడా ఉండదు విశ్రాంతి.
**Even ashes of Lovers find no rest.**

# అసూయకు వ్యతిరేకంగా

## (Against Jealousy)

దుష్ట, మూర్ఖ అసూయ
ఎలా నాలో ప్రవేశించగలిగావు?
నేనెన్నడూ నీలాంటివాడిని కాదు.
నాకేనాడూ సంకుచిత మనస్తత్వం లేదు.
నా చిన్ని అల్ప కోరికను బయటపెట్టేందుకు–
ఇతరులు నా నెగడు వద్ద చలికాచుకోకూడదని;
నేను కోరుకున్నాను, సూర్యుడు ప్రకాశించాలని
అందరి పూలూ పళ్లపైనా, నాకున్నవాటిపైనా!
కాని, ఇతరులు నా నెగడు వద్ద చలికాచుకోకూడదని.

**– బెన్ జాన్సన్ (Ben Jonson 1572-1637)**

# 39. స్కాట్‌లాండ్‌లో వదిలేసిన నా చిత్రం

## (My Picture left in Scotland)

నేనిప్పుడు అనుకుంటున్నాను ప్రేమ చెవిటిదని, గుడ్డిదనే కన్నా
లేకుంటే, ఆమె,
నేనెంతగానో ప్రేమించిన ఆమె, నన్ను చిన్నచూపు చూసి
నా ప్రేమను వెనక్కి విసిరేస్తుందా?
నాకు నిశ్చయంగా తెలుసు నా భాష మధురమైనదే,
ఇతరుల భాషలా
చక్కని పాదాలున్న వాక్యంలా
అందరికంటె చిన్నవాడు
అపోలో వృక్షపు నీడలో కూర్చున్నవాడిలా.

ఓహ్, నా చేతనలోని భయాలు
నా ఆలోచనల మధ్యలో ఎగిరేవి
నాకు చెబుతాయి ఆమె చూసిందని
నా వందలాది పలిత కేశాలను
ఏడు వందల నలభై ఏళ్లను
అంత చెత్తనూ చదువు, ఆమె కౌగిలించుకోలేదు
నా పర్వతపు పొట్టను, శిలాముఖాన్ని
అవన్నీ ఆమె కనులలోంచీ వెళ్లి ఆపాయి చెవులను.

**– బెన్ జాన్సన్**

**(Ben Jonson 1572-1637)**

# 40. స్వప్నం

## (The Dream)

లేదా తృణీకారం, లేదా దయ చూపు,
నిజమైన సంబంధాన్ని తయారు చేస్తాను, నేను.
        ఈ రాత్రి నాకింకా పూర్తికాలేదు
అందమైన స్వప్నంలో మారువేషాన వచ్చిన ప్రేమ
నన్నూ, నా హృదయాన్ని ముంచెత్తింది ఆశ్చర్యంలోన,
అతడింతకుముందెన్నడూ వాటిని మెలకువలోకి తేలేదు.
ఎవరికోసమనీ నాకు చెప్పలేదు.
        ఈ ఆనందం
        లేదా ద్వేషం
శోధించడానికి నన్ను వదిలి వెళ్లిపోయినాడు.
నా పిచ్చి కోరికల నిద్రలో
        మరలా వదిలి, అతడి సహాయకుడు కదా,
        నిద్ర, దోషపూరితమైనది, భయపడేది.
అప్పటి నుంచి, నా కనుచూపుమేరలోకి రా సాహసించలేదు.

**- బెన్ జాన్సన్**
**(Ben Jonson 1572-1637)**

# 41. అతి ప్రాచీన గీతం

## (The Oldest Song)

**'ఈవ్, లిలిత్‌గా ఉన్నప్పటి కన్నా ముందు' – పాతకథ**
**'Far before Eve was Lilith'' - Old Tale**

నీ నిజమైన ప్రేమ నేత్రాలు కావివి ఎన్నడూ,
వాటిని ప్రేమించినట్లు నీవెందుకు నటిస్తావు?
నీవు వాటిని స్థిరత్వం నుంచి పగలగొట్టినావు
విశాలమైన ప్రశాంతత వాటిపైన చూస్తున్నది.

నీ నిజమైన ప్రేమ సంభాషణ కాదిది ఎన్నడూ,
దానిని విన్నపుడు ఉద్రేకానికి నీవెందుకు లోనవుతున్నావు?
దాని కనుచూపు మేరలో లేకుండా తరిమివేయబడినావు
ప్రపంచమంత వెడల్పు లేదా దానికి దగ్గరలో.

నీ నిజమైన ప్రేమ శిరోజాలు కావివి ఎన్నడూ,
అవి నిన్ను చుట్టుకున్నపుడు నీవు కత్తిరించావు
ఎవరికీ తెలియకుండా దాచినావు, అవమానానికీ, రక్షణకూ
ఆ రాత్రి అవి నీ చుట్టూ కప్పినపుడు.

ఈ విషయాలన్నీ నాకు తెలుసు, నాకు తెలుసు
అందుకనే పగులుతున్నది నా హృదయం
ఇలా నటించడం వల్ల ఒరుగుతుంది నీకేమి లాభం?
నిద్రపోయిన గాయాన్ని మేలుకొలిపిన ఆనందం.
**The Joy of an old wound waking.**

**– రుడ్యార్డ్ కిప్లింగ్**
**(Rudyard Kipling 1865-1936)**

# 42. మండాలే

## (Mandalay)

పాత మౌల్‌మీన్ పగోడా పక్కన
సముద్రం వేపు బద్ధకంగా చూస్తూ
అక్కడో బర్మా యువతి కూర్చుని ఉన్నది
నాకు తెలుసు ఆమె నా గురించి ఏమనుకుంటున్నదో!
గాలి కొబ్బరిచెట్లలో కదుల్తున్నది
గుడిగంటలు ఏవో చెబుతున్నవి
'తిరిగిరా, బ్రిటిష్ సైనికుడా, ఓ బ్రిటిష్ సైనికుడా
వెనక్కి తిరిగి రా 'మండాలే'కు!'

వెనక్కి తిరిగి రా 'మండాలే'కు,
ఎక్కడ పాత 'ఫ్లొటిల్లా' ఉన్నదో అక్కడకు.
నీకు వినబడడం లేదా వాటి తెడ్ల చప్పుడు,
రంగూన్ నుంచి మండాలేకు వస్తున్నపుడు?
మండాలేకు వచ్చేదారిలో
ఎక్కడైతే ఎగిరే చేపలు ఆడుతుంటాయో
సంధ్యాసమయం ఉరుములా
చైనా అఖాతం వేపు పైకెగుస్తుందో!

ఇక్కడ పెట్టికోటు బంగరురంగు
ఆకుపచ్చగా ఉంటుంది చిన్నిటోపి
ఆమె పేరేమో 'సుపి-యా-లత్'
థీబారాణి పేరే ఆమె పేరు.

నేనామెను చూసాను మొదటిసారి
తెల్లటి సిగరెట్టు పెద్దది పీలుస్తూండగా,
ఓ పనికిమాలిన క్రైస్తవుడు ముద్దాడుతున్నాడు
అనాగరికుల విగ్రహపు పాదాల్ని

మట్టివిగ్రహం వికసించి ఉన్నది
వాళ్లంటున్నారు అది మహాదేవుడు బుద్ధుడని
ఆమె ఆ విగ్రహాలను లెక్కచేయలేదు
నేనామెను గాఢంగా ముద్దాడినప్పుడు
ఆమె నిలబడిన చోటున, మండాలేకు వెళ్లే దారిలోన...

పొగమంచు వరిపొలాలపై కమ్ముకున్నపుడు
సూర్యుడు నెమ్మదిగా దిగిపోతున్నాడు
ఆమె చిన్ని బాంజొను చేతుల్లోకి తీసుకుని
పాడేది ఆనందంగా- మల్లా-లో-లో-

ఆమె చేయి నా భుజంపై
ఆమె చెక్కిలి నా చెక్కిలిపై
మేమిద్దరం అలా చూస్తూనే ఉండేవాళ్లం
స్టీమర్లను, టేకును పోగుచేస్తున్న ఏనుగులను.

టేకును పోగుచేస్తున్న ఏనుగులు,
బురద అడుసు కాలువలో,
నిశ్శబ్దం బరువుగా వేలాడుతూ
నీవు మాట్లాడడానికే భయపడుతున్నట్లు!
మండాలేకి వెళ్లే దారిలో...

అయితే, అదంతా చాలాకాలం క్రితం
చానాళ్ల క్రితం, బహు దూరాన
బస్సులుండేవి కావప్పుడు
తీరం నుండి ‘మండాలే’కు.

నేనిక్కడ నేర్చుకుంటున్నాను లండన్‌లో
పదేళ్ల సైనికుడు చెబుతున్నది.
నీవు తూర్పు పిలుపును వినివుంటే
ఇంక దేనినీ లెక్కచేసి ఉండవు.

నీవింక దేనినీ లెక్క చేసి ఉండవు
కారంకారం ఉల్లి వాసనలు
ఎండ, కొబ్బరిచెట్లు, గుడిగంటల చప్పుళ్లు
మండాలేకు వెళ్లే దారిలో...

ఈ గరుకు రాళ్ల కాలిబాటలపై
నా చెప్పుల్ని అరగదీస్తూ విసిగిపోయాను
ఈ మోగే ఇంగ్లీషు వాన
నా ఎముకల్లో జ్వరాన్ని మేల్కొల్పుతున్నది

యాభైమంది గృహసేవికలతో తిరిగాను
ఛెల్సియా నుండి తీరం వరకూ
ప్రేమ గురించి ఓ మాట్లాడ్తారు ఒహటే
అయినా వాళ్లకేం తెలుసు ప్రేమంటే!

ఉబ్బిన ముఖం, కడగని దేహం
వాళ్లకేం తెలుస్తుంది ప్రేమ గురించి
నాకున్నది శుభ్రమైన, తియ్యనైన కన్య, ఆ చక్కని
ఆకుపచ్చని దేశంలో– మండాలేకు వెళ్లే దారిలో...

సూయజ్‌కు తూర్పుగా నన్ను పంపండి నౌకలో
ఎక్కడైతే గొప్పవి అల్పమైనవిగా అనిపిస్తాయో
ఎక్కడైతే దశాజ్ఞలు లేవో, మనిషికి దాహం వేస్తుందో
గుడిగంటలు పిలుస్తున్నాయి, అక్కడకు వెళ్తున్నాను నేను.

పాత మౌల్‌మీన్ పగోడా పక్కన,
మండాలేకు వెళ్లే దారిలో
సముద్రం వేపు నీరసంగా చూస్తూ
ఎక్కడ పాత 'ఫ్లొటిల్లా' ఉన్నదో అక్కడ

జబ్బుపడిన వాళ్లను మోస్తూ
మేము 'మండాలే'కు వెళ్లినపుడు
'మండాలే'కు వెళ్లే దారిలో
ఎక్కడైతే ఎగిరే చేపలు ఆడుతుంటాయో
సంధ్యా సమయం ఉరుములా
చైనా అఖాతం వేపు పైకెగస్తుందో...

**- రుడ్యార్డ్ కిప్లింగ్**

**(Rudyard Kipling 1865-1936)**

# 43. మేరీ, దయచూడు స్త్రీలను!

## (Mary, Pity Women!)

నిన్ను నీవు మగాడివనుకుంటావు
దానికోసం చెమటలు కారుస్తావు.
వదిలేయాలనుకున్నపుడు వదిలేస్తావు
అవమానాన్ని మాత్రం భరించాలా నేను!

నేను వింటున్నాను! నీవు లెక్కచేయవు.
నీకు తెలుసు నీవు చేటు చేస్తున్నావని
నవ్వుకుంటున్నావు నీవు, అందుకే ద్వేషిస్తున్నాను
దేవుడా, ఎంతగా ప్రేమించాను నిన్ను!

*గడచినన్నాళ్లూ హాయిగా గడచింది, ఇప్పుడది ముగిసింది.*
*నీ హృదయాన్ని పెరికివేయి, నీ ప్రేమికుడికి చెప్పు గుడ్‌బై!*
*దుఃఖిస్తే ఏం ప్రయోజనమిప్పుడు, నిన్ను కన్నతల్లికి తెలుసు*
*(మేరీ, దయచూడు స్త్రీలను!), ఇలా జరుగుతుందని ముందే!*

ఇదేమీ బూటకపు హెచ్చరిక కాదు
నీ ఆటలకు ముగింపు కాదు
నీవు తెచ్చావు ప్రమాదాన్ని
నేనిప్పుడు నష్టపోయిన దానిని.
ఇప్పుడు ఎక్కడికో పారిపోతావు
ఇంకో తెలివితక్కువ దానితో నీవు.
నీ హృదయం? నీకు లేదు కదా...
దేవుడా! ఎంతగా ప్రేమించాను నిన్ను!

*మొహం గొట్టిన మగాడిని ఏదీ ఆపలేదు.*
*చేసిన వాగ్దానాలన్నీ వెనక పాతిబెట్టబడ్డాయి.*
*అతడిని ఆగ్రహం పడగొట్టాలని ప్రార్థిస్తే ఏం ప్రయోజనం?*
*(మేరీ, దయచూడు స్త్రీలను!) మిగతావాళ్లూ – అంతేకదా!*

నాకింకేమి ఆశ ఉన్నది?
        చేయడానికి మనకేమి మిగిలి ఉన్నది?
నేను మగాళ్లతో కలిసి నడిచాను.
        కాని ఇది, ఇది నీవు.
        అందుకని, క్రీస్తు ప్రభువా, నాకు సాయం చేయి!
నేనెక్కడకు వెళ్లను, వెళ్లి దాక్కోను?
        నీవు పిరికివాడివి ఆసాంతం
దేవుడా! ఎంతగా ప్రేమించాను నిన్ను!

*నీవెంత ఎక్కువ ఇస్తే వాళ్లు నీకంత తక్కువ ఇస్తారు*
*ప్రేమ చచ్చిపడి ఉన్నది, బతికున్నపుడులా ముద్దుపెట్టుకోలేవు.*
*తిరిగిరాలేని దారివేపు, నడిపించాడతడు నిన్ను*
*(మేరీ, దయచూడు స్త్రీలను!), ఆలస్యమయ్యింది నీకు నేర్చుకునేందుకు.*

నన్ను సుఖంగా చూడాలనుకున్నావా?
        మనం పేదలం, కనుక, చూడలేకున్నావా?
మనం ఆకలికి మాడిపోతామా! నేను లెక్కచేస్తానా?
        కావచ్చు, కాని ఇదే తీరం!
        నాకు పేరు చెప్పు - అది చాలు.
పేరు, అలాంటి గీతలు చూపించడానికి
        నేను బదకలేను వెలయాలిగా
దేవుడా! ఎంతగా ప్రేమించాను నిన్ను!

*మొత్తుకుని ప్రయోజనమేమిటి? నిన్ను కన్నతల్లికి తెలుసు*
*(మేరీ, దయచూడు స్త్రీలను!) ఇలా జరుగుతుందని ముందే!*
*అతడి వాగ్దానాలను కాళ్లతో తొక్కు, నీ దుఃఖాల నుంచి మేలుకో*
*(మేరీ, దయచూడు స్త్రీలను!) మేము రేపు వెళ్లిపోతున్నాము నౌకలో!*

**- రుడ్యార్డ్ కిప్లింగ్**

**(Rudyard Kipling 1865-1936)**

# 44. అపత్నీకుడు

## (The Widower)

కొన్నాళ్లపాటు బాధ ఉంటుంది
కొంత సమయం, కాస్త కాస్త గడిచాక
ఆమె వదనం కనిపించడం తగ్గుతుంది.
మరల పాత జీవితంలోకి నేను
విశ్రాంతిగా తానున్నచోటునే ఆమె.

కొన్నాళ్లపాటు ఆ బాధ భరించాలి.
కొన్నాళ్లపాటు, ఇంకొన్నాళ్లపాటు.
చిరునవ్వులకన్నా నిట్టూర్పులెక్కువ విడుస్తాను,
కాలం నాకు స్వస్థత నిచ్చేంత వరకూ,
దుఃఖపు దినాలను మాయపుచ్చేంత వరకూ.

అప్పటి వరకు మనం విడిగా ఉంటాము,
ఇంకొన్ని సంవత్సరాలపాటు.
నా జీవితపు ఆఖరి ఘడియ సమీపించేంతవరకూ,
నా హృదయస్పందన కన్నా,
ఆమె స్వరం నా వీనుల్లో వినిపించేంత వరకూ–

అయితే, నాకర్థం కాదు
తరువాత ఇంకో ప్రేమలో పడినాక
వెనుక నేను దుఃఖించిన ఆమె గుర్తుకు రాదు.
ఆమె నా చేతిని స్పృశించి
–'నాకు ఒక్కరికే ఉన్నది ఆ హక్కు?' అంటూ
ఆ కలత నిద్రారాత్రి నుండి
సురక్షితంగా నేలమీదకు తెస్తుంది నన్ను, ఆమె.

**– రుడ్యార్డ్ కిప్లింగ్**
**(Rudyard Kipling 1865-1936)**

## 45. రహెరి (Rahere - ఆస్థాన విదూషకుడు)

## (The wish House - కోరికాగృహం)

రహెరి, హెన్రీ ప్రభువు ఆస్థాన విదూషకుడు.
నార్మన్ ప్రభువులందరికీ భయమే అతడంటే.
వాళ్ల హృదయాలలోకి గుచ్చుకుపోయే అతడి కళ్లూ,
వాళ్ల కత్తుల తలదించే అతడి నాలుకకూ జడిసేవారు వాళ్లు.
మతగురువులు అతడిని ఆదరించేవారు, పొగిడేవారు
వాళ్లకు తెలుసు అతడి స్థాయి ఎలాంటిదో
హెన్రీ ప్రభువు వక్రపు సలహాదారుల్లో
అతడి మనసు దుష్టమార్గంలో పోతున్నపుడూ.

అకస్మాత్తుగా, అతడికి తన ముందూ, వెనకా ఉన్న రోజులన్నీ
నగ్నంగా, వంధ్యంగా, స్థిరంగా, ఫలవంతం కాకుండా
ఆచ్ఛాదన లేని ఇసుకతిన్నెల్లా, కానవచ్చాయి.
సెయింట్ మైఖేల్ అలలపోటు ఆకాశపు అంచులనంటినట్లు
హోరుమనే, విశాలమైన నోరుగల జలాలు దృష్టికి, ధ్వనికి దూరమైనట్లు.

అప్పుడు మహాచీకటి భీభత్సమొకటి, ముంచింది అతడిని జీవాన్ని
(అప్పుడతడిని చూసినవారంటారు– మొహం జంకినట్లై,
వివర్ణ వదనంతో అతడు ఒంటరిగా నడుస్తూ పోయాడని!)
అతడిని అనుసరిస్తూ– వైద్యుడు గిల్బర్ట్ – చెవిలో గుసగుసలాడినాడు.
'నీకూ వచ్చిందన్నమాట' –అన్నాడు వైద్యుడు– 'అవును' అన్నాడు రహెరి.

'అలానే వస్తుంది, వస్తుంది' అన్నాడు గిల్బర్ట్ మృదువుగా– 'ముఖ్యమైన అంతర్గత దుఃఖం'
అది జీవపు స్వభావం, అతని తిరస్కరించే లక్షణం
ఏది అజీర్ణాన్ని పెంచుతుందో– ధనం, హాస్యం, అధికారం, కీర్తి ఏదైనా
(నీకు అవన్నీ ఉన్నాయి) నీ ప్రాణశక్తి వాటిని వెడలగొడ్తున్నది నీ మంచికోసం.

కనులు తమనుతాము అసహ్యించుకోవడం, కనుబొమలు బరువెక్కడం
వాన్‌హొపి భారం నీ ఆత్మ, దేహాలపై పడడం

సరదాలరాయుడు ఎదుర్కొంటాడు, తెలివిగల వైద్యుడు నేర్చుకుంటాడు
ఎందుకంటే అది వచ్చేది వస్తుంది' -అన్నాడు గిల్బర్ట్-వెళ్లిపోయినా తిరిగివస్తుంది.

అయితే, బాధలో ఉన్నాడు రహెరి, అక్కడ ఇక్కడ తిరిగాడు,
మౌనంగా, మూగగా, సుదూర తీరాల్లో
తిరిగి తిరిగి పొగచూరిన స్మిల్‌ఫీల్డ్‌కు వచ్చినాడు
అక్కడున్న ఉరికొయ్యల గుంపును చూసినాడు.
(అతడిననుసరించి వస్తున్నాడు వైద్యుడు గిల్బర్ట్,
వంకర మెడలున్న మృతదేహాల దిగువన)
అక్కడే కూర్చుని ఉన్నారు కుష్ఠువ్యాధిగ్రస్తుడూ, అతడి స్త్రీ
ఇరువురూ ఆనందంగా, రొట్టెను తింటూ.

అతడికి వళ్లంతా తెల్లటికట్లు, చుబుకం నుంచి చీలమండ వరకూ
సరైన ముఖం లేదు, వేళ్లు లేవు, అసహ్యంగా అతడు
కలుషితమైన దేహంతో అతగాడు, ఆమె పరిశుభ్రంగా, చక్కగా,
అతడితో ఆమె కులుకుతూ మాట్లాడుతున్నది -రహెరి
చూసాడు వాళ్లిద్దరినీ
వాళ్లిద్దరి సంతోషాన్ని చూసి అతడు మూలిగాడు బిగ్గరగానే!
అలానే వస్తుంది, వస్తుంది - అన్నాడు వైద్యుడు - జీవం మొదలైనప్పుడు అలానే వచ్చింది.
అది జీవపు కదలిక, మానవునికి దేవుడు చూపించినది
ప్రేమ అతిశయించినపుడు, కళంకాన్ని పతనాన్ని లెక్కచేయదు
సంపూర్ణ ప్రేమలో అంటుంది దివ్యశాసనం - అతి ఏమీ ఉండదు.

అప్పుడు కళ్లు ఏ మచ్చనూ చూడవు; అవమానముండదు ఆ ఘడియలో
జీవానికి ఆత్మ ధైర్యాన్నిస్తుంది, పదార్థాలు ఒకటేనని
కాదు; అల్పులు దానిని దాటిపోలేరు, ఒక్కోసారి శక్తివంతులకు దొరకదు
అది వస్తుంది, వస్తుంది - అన్నాడు గిల్బర్ట్ -'నీవు చూసావుగా-
దానికి మరణం లేదు!'

**- రుడ్యార్డ్ కిప్లింగ్**
**(Rudyard Kipling 1865-1936)**

# 46. పాట

## (Song)

ఆడదాన్ని ప్రేమిస్తావా? నీవొక గార్ధభం!
అదొక రుచీపచీ లేని ఉద్వేగం
నీ ఆనందం కొరకు దానినా ఎన్నుకోవడం?
అది దేవుని సృష్టిలో అతిదుర్బలమైన విషయం.
బరువులు-మోసేవాడిని, వరుడిని
మురికి బానిసల కోసము నిర్ణయించబడిన వాటిని
అరిలియా గర్భంలో వెట్టిచాకిరీ చేసేవాడిని
సమాధులకూ, కాలానికీ సరుకులు తేనీ!

వీడ్కోలు యువతీ! నేను ఇక నుంచీ
ప్రతి రాత్రీ కూర్చుని నింపాదిగా
నా నిరర్ధక, మంచి స్వభావమున్న స్నేహితుడితో
తాగుతూ సృజిస్తాను హాస్య చతురతను.

నాకివ్వు ఆరోగ్యం, ధనం, ఆనందం, మధువు
ఒకవేళ తీరికలేని ప్రేమ అక్రమంగా ప్రవేశిస్తే
అక్కడ ఉన్నాడు మధురమైన, మృదువైన నా కుర్ర నౌకరు
ఒక్కడే సమాధానం చెబుతాడు, నలభైమంది జారిణులకు.

**- జాన్ విల్మాట్, రోఛెస్టర్ ప్రభువు**
**(John Wilmot, Earl of Rochester 1647-80)**

# 47. స్థిరత్వానికి వ్యతిరేకం

## (Against Constancy)

స్థిరత్వం గురించి ఇక నాకు చెప్పకు
అదొక తుచ్ఛమైన డాంబికం
చల్లబడిన వయసు, ఇరుకైన అసూయ
వ్యాధి, విచక్షణ లేకపోవడం.

మందకొడి మూర్ఖులకు కరుణతో అవకాశం
విసిరింది కాస్త హుషారైన హృదయాన్ని
పైకెగబాకలేక నిరాశచెందుతూ వాళ్లు
ఒక్కదానిమీదే దయతో ఉంటారు.

వృద్ధులు, బలహీనులు, వారి వృథా జ్వాల
వాటివాటి లోపాల్ని కనుగొంటాయి.
మార్పు తెస్తుంది, వ్యాపింపచేస్తుంది అవమానాల్ని
అందుకనే వాళ్ల ప్రేమలు కాస్త స్థిరాలు.

కాని, మనం ఉబికే హృదయాలున్నవాళ్లం
అహంభావపు గర్వం లేనివాళ్లం
ప్రేమలో ఎలా అతిశయించాలో తెలిసినవాళ్లం.
ఎక్కువ వ్యవహారాలకు ప్రయత్నిస్తాం.

సిద్ధం చేయి నా స్థానాన్ని, అలంకరించు నా శయ్యను
ప్రతి మధురరాత్రి మరల మరల రానీ
నేను చనిపోయేంత వరకూ మారుస్తాను ప్రియురాళ్లను
విధి నన్ను పురుగులుగా మార్చేంత వరకూ!

**– జాన్ విల్మాట్, రోఛెస్టర్ ప్రభువు**
**(John Wilmot, Earl of Rochester 1647-80)**

# 48. అంగవైకల్యపు కామాసక్తుడు

## (The Disabled Debauchee)

ఒకనాటి యుద్ధంలో, ధైర్యవంతుడైన 'అడ్మిరల్'లా
శక్తి ఉడిగినా, సాహసం చావక
రెండు శత్రుదళాలు దూరంగా కనిపిస్తున్నపుడు
పక్కనే ఉన్న గుట్టపైకి పాకుతూ ఎక్కి,

అక్కడి నుంచి, బాధ్యతతో కూడిన ఆలోచనతో
తెలివిగా, తెగింపుతో సాగిస్తాడు యుద్ధాన్ని.
ప్రతి వీరోచిత కార్యమూ తిరిగి తెస్తుందతడి మనసును
నేటి ఖ్యాతిని, నిన్నటి ఆనందాన్ని

తన భీకరమైన నేత్రాల నుండి అగ్నిజ్వాలల్ని విసుర్తాడతడు
నల్లటి మేఘాలు పగిలి మెరుపులు మెరిసినట్లు
తనను తాను శత్రువుల మధ్య ఉన్నట్లు భావించుకుని,
లేకున్నా, ఆనందిస్తాడు ఆ రక్తసిక్త దినాన్ని.
అలాగే, నా శక్తిహీనపు రోజులు వచ్చినపుడు,
మశూచి వలనో, మధువు వలనో
కాముకత్వంలోని ఆనందం కనుమరుగైనపుడు
సోమరి పరిమితత్వపు మందకొడి తీరంలో

నా బాధలకు దొరుకుతుంది కొంతైనా ఉపశమనం
నీవు నిర్వహించే యుద్ధాల్ని చూస్తున్నపుడు
సమూహాలుగా గ్లాసులు బల్లలపై కదుల్తున్నపుడు
రకరకాల హాస్యాలు కురుస్తాయి వర్షంలా.
గౌరవప్రదమైన గాయాల మచ్చలు
నా సాహస కృత్యాలకు యుద్ధమిచ్చిన కానుకలు
భయపెడ్తాయి కొత్తగా చేరిన సైనికులను
నేను భరించిన బాధలను మరచే ఆనందాన్నిస్తాయి.

మధువు తాగి మత్తులో ఉన్న యువకుడిని
అతడినెవడైనా నీచంగా అవమానిస్తే
నన్ను వదిలిపోయిన చెడు అలవాటు భూతానికానందం.
అందుకని, నేనా యువకుడిని మరల తాగేలా ప్రోత్సహిస్తా!

ఎవరైనా నీతిమంతుడైనవాడు బోధనలు మొదలెడ్తే
రాత్రి వ్యవహారాలను నిషేధిస్తే
నేనతడి రక్తం మరిగేట్లు చేస్తాను, నా కథల్తో
నేను బలంగా, యువకుడిగా చేసిన ఘనకార్యాల్ని.

నేను దాడిచేసిన వేశ్యాగృహాల్ని, వాళ్ల ప్రభువులు లేనప్పుడు
తార్పుడు కత్తెల్ని చావగొట్టడం, కోటల్ని గెలవడం
కిటికీ అద్దాలు పగలగొట్టడం, కాపలావాళ్లని మోసగించడం.
రకరకాల కథల్ని, యుక్తుల్ని, చాతుర్యంగా చెప్పేవాడిని.

మా ప్రేమగాథలు, క్లోరిస్ గాథల్లా, మరచిపోయినవి
ఎలా పిల్ల బానిసలు ఆనందించేవాళ్లో అవి
నిర్ణయించడానికి ఎవరి ముద్దు బాగుంటే వాళ్లకు
కిందా, పైనా, ఎలా పడుకోవాలో నిర్ణయించే అవకాశం.

ఇటువంటి రసవత్తరమైన కథలు చెప్పి, ఉత్తేజపరచి
చెయ్యాల్సిన చిలిపి పనుల్ని చేసేలా చేయడం
పాతకాలపు చర్చిలను కాల్చేసేంతగా పురిగొల్పడం
మధువు మత్తులో చేసే పని తప్పుగాదని చెప్పడం.
అలా, రాజకీయవేత్తలా, సరసంగా వాళ్లకెక్కిస్తాను.
కార్యం వాళ్లు చేస్తారు, సలహాలు నేనిస్తాను.
పుంసత్వం లేదు కనుక, మిమ్మల్ని పురికొల్పుతాను.
దేనికీ పనికిరాను గనుక, తెలివిని ప్రదర్శిస్తాను.

**Shattered in impotence, Urge you to blows**
**And being good for nothing else, be wise.**

**– జాన్ విల్మాట్**

**(John Wilmot 1647-80)**

# 49. కాలం

## (Time)

(కాలం, వాస్తవం మరియు ఊహ-ప్రతీక)
(Time, Real and Imaginary - An Allegory)

పర్వత శిరస్సుపై విశాలంగా ఉన్న ప్రాంతాన
(ఎక్కడో నాకు తెలియదు కాని, ఓ దివ్యప్రదేశాన)
ఆస్ట్రిచ్ పక్షి రెక్కల్లా, తెరచాపల్లా వారి రెక్కలు విప్పారగా
ఇద్దరు అందమైన పిల్లలు పరిగెత్తుతున్నారు
అనంతమైన పరుగుపందాన్ని.

ఓ సోదరి, ఓ సోదరుడూ!
ఇప్పటివరకూ ఆమే ముందున్నది
వెనక్కి చూస్తూ పరిగెడుతున్నది
చూస్తూ, వింటూ పరిగెడ్తున్నది వెనుక వస్తున్న సోదరుడిని;
కాని, అయ్యో, అతడు గుడ్డివాడు!
ఎత్తు-పల్లాల్లో, గరుకు-మృదువు నేలలపై
ఒకే విధమైన అడుగుల్తో ఆమెను దాటాడతడు.
కాని, అతడికి తెలియదు తాను ముందా లేక వెనకా!

**- శామ్యూల్ టేలర్ కాలరిడ్జి**
**(Samuel Taylor Coleridge 1772-1834)**

# 50. ఇచ్చిపుచ్చుకున్నాం

## (The Exchange)

నేనూ నా ప్రియురాలూ, ప్రతిజ్ఞలు చేసుకున్నాం
నా కౌగిలిలో ఒదిగి ఉన్నది నా అందాల రాణి
ఎందుకో తెలియలేదప్పుడు సరైన కారణం
కాని, నేను కంపించాను బూరుగు వృక్షంలా
ఆమె తండ్రి ప్రేమను సంపాదించమని ఆమె చెప్పింది.
నేను వెళ్లాను, వెళ్లి వణికిపోయాను రెల్లుగడ్డిలా
మగవాడిలా ఎదుర్కోవాలని ప్రయత్నించాను, వృధాగా,
అవును, మేం హృదయాలను ఇచ్చిపుచ్చుకున్నాం కదా!

# 50 బి. పాట

## (Song)

పొన్నచెట్టు శంకుపుష్పగుచ్ఛంలో దాగి ఉంటుంది.
ప్రేమ అనే ఖడ్గం, తన ఒరనే కోసివేస్తుందది.
ఆ సందుల్లోంచే, అది చేసిన వాటిల్లోంచే
మనం చూస్తాం తళతళా మెరిసే దాని అంచును.

అయితే, ఆ సందుల్లోంచే, అది చేసిన వాటిల్లోంచే
మనం ఇంకా చూస్తాం, ఆ ఖడ్గపు మెరిసే అంచును
తుప్పు తినివేయడాన్ని, లేదా రెండుగా విరిగిపోవడాన్ని
చివరకు మిగిలిన కత్తిపిడిని విరిగి మిగిలిన ముక్కను!

**– శామ్యూల్ టేలర్ కాలరిడ్జి**

**(Samuel Taylor Coleridge 1772-1834)**

# Notes



**1. ఐవర్ గర్నీ (Ivor Gurney 28-8-1890 to 26-12-1937)** ఆంగ్లకవి, సంగీత కారుడు. వందలాది కవితలు, మూడు వందల పాటలు వ్రాసి స్వరకల్పన చేసినాడు. Five Elizas అని ఐవర్‌గర్నీ పిలిచిన అయిదు ఎలిజబెతన్ పాటలు, Ludlow and Teme, The Western Plaland ప్రసిద్ధికెక్కినవి.

చిన్నప్పటి నుంచి Mood Swings - ఉద్రేకాలు–దిగుళ్లు అతడిని అంటిపెట్టుకునే ఉన్నా తొలి పెద్ద దెబ్బ 1913లో తగిలింది. ఫిబ్రవరి 1915లో మొదటి ప్రపంచయుద్ధంలో సైనికుడిగా పాల్గొన్నాడు. అతడి తొలి పుస్తకం Severn and Somne వ్రాస్తున్నపుడే యుద్ధంలో భుజానికి దెబ్బ తగిలి గాయపడినాడు. (April 1917). సెప్టెంబరు 1917లో Mustard Gas ప్రభావానికిలోనై హాస్పిటల్‌లో చేరినాడు. అక్కడ Annie Nelson Drummond అనే నర్సుతో ప్రేమలో పడినా అది ఫలించలేదు. 1918లో మరోసారి మానసిక పరిస్థితి దెబ్బతిన్నది. హాస్పిటల్‌లో ఉన్నపుడే అతడు ఆత్మహత్యా ప్రయత్నం చేసినాడు. తరువాత నెమ్మదిగా కోలుకుంటూ అనేక గీతాలను రచించాడు.

War's Embers, War Elegy, A Gloucestershire Rhapsody అతడి ఇతర రచనలు. 1922లో అతడి మానసిక పరిస్థితి విషమించగా చరమాంకపు పదిహేనేళ్లూ మానసిక వైద్యశాలల్లో ఉండినాడు. అతడి మానసిక స్థితికి Mustard Gas, Shell Shock, Syphilis, Delusional insanity ఇలా కారణాలు, పేర్లు చెప్పబడినాయి.

A Lover and Maker of Beauty గా సమాధిఫలకంపై పేర్కొనబడిన ఐవర్‌గర్నీ పదహారు Great War Poetsలో ఒకడిగా పేర్కొనబడినాడు. 26-12-1937 నాడు క్షయవ్యాధితో మానసిక వైద్యశాలలోనే కన్నుమూసినాడు.

**2. రాబర్ట్ బ్రౌనింగ్ (Robert Browning 7-5-1812 to 12-12-1889)** ఆంగ్ల కవి, నాటక రచయిత. Dramatic Monologues కు ప్రసిద్ధికెక్కిన వాడు, విక్టొరియన్ కవులలో అగ్రగణ్యుడు.




వ్యంగ్యం, అసమానమైన పాత్రల చిత్రణ, సామాజిక విశ్లేషణ, అద్భుతమైన పదబంధాలు, అనన్య సామాన్యమైన శైలి ఇతడి కవిత్వాంశాలు.

తొలి కవిత Pautone తో డాంటీ గాబ్రియల్ రొసెట్టి, పారాసెల్సస్, వర్డ్స్‌వర్త్, డికెన్స్‌లను ఆకట్టుకున్నా, 1840లో ప్రచురించిన Sordello అర్థం కాక అతడికి అపఖ్యాతిని తెచ్చి పదేళ్లు అజ్ఞాతంలో ఉంచింది.

1846లో బ్రౌనింగ్ తనకంటే ప్రసిద్ధికెక్కిన కవయిత్రి ఎలిజబెత్ బారెట్‌ను వివాహమాడినాడు. (One of history's most famous literary marriages). ఇటలీని My university గా భావించిన రాబర్ట్ బ్రౌనింగ్ తన ఎలిజబెత్‌తో ఆమె మరణం (1861) వరకు అక్కడే ఉన్నాడు. అతడి ప్రఖ్యాత రచన The Ring and the Book 21,000 వాక్యాలు, 12 పుస్తకాలుగా 1698లో రోమ్‌లో జరిగిన హత్య విచారణ అంశంగా రచింపబడినది.

Childe Roland to the dark tower came, Fra lippolippi; My last Duchess, Porphyria's Lover, How they brought the good News from Ghent to Aix; చిన్నపిల్లల గీతం The Pied Piper of Hamelin అతడి ప్రసిద్ధ రచనలు.

Edison Wax Cylinder లో రికార్డు చేయబడిన అతడి స్వరం (How they brought the good News) – ఇంగ్లాండ్‌లో ముఖ్య వ్యక్తుల Oldest Surviving record గా పేర్కొనబడినది. Grow Old along with me (Rabbi Ben Ezra), A man's reach should exceed his grasp; Less in more (Andrea del Sarto); God is in his heaven - All is rightt with the world (Pippa Passes) అతడి కవితలలోని కొన్ని ప్రసిద్ధ వాక్యాలు.



3. **థామస్ కాంపియన్ (Thomas Campion 12-2-1567 to 1-3-1620)** ఇంగ్లీషు సంగీతకారుడు, కవి, వైద్యుడు. దాదాపు వంద వీణ పాటలు, నృత్యగీతాలు వ్రాసినాడు. సంగీత శాస్త్రానికి వ్యాఖ్యానం వ్రాసినాడు. సర్ థామస్ ఓవర్‌బరీ హత్యలో దోషిగా పరిగణింపబడినా

నిర్దోషిగా బయటకు వచ్చినాడు. (ఓవర్‌బరీ హత్యకు వినియోగించిన డబ్బు అతడి చేతుల ద్వారా హంతకులకు చేరింది అతడికి తెలియకుండానే) 1 మార్చి 1620 నాడు ప్లేగు వ్యాధి వలన కన్నుమూసినాడు.

బతికి ఉన్నపుడు పేరు గడించినా, Common Wealth కాలంలో పాటలు, ఖరీదైన నృత్య ప్రదర్శనలకు గిరాకీ తగ్గటంతో అతడి పాటలు మరుగునబడినాయి. A.H. Bullen 1889లో నీటిని వెలుగులోకి తీసుకురాగా థామస్ కాంపియాన్ ఎలిజబెతన్ లిరిక్ కవులలో అగ్రగణ్యుడిగా ప్రాచుర్యంలోకి వచ్చాడు. అనేక తన పాటలకు తానే సంగీతం కూర్చిన తొలి ఆంగ్లకవి ఇతడు.

పెండ్లిపాటలు (Epithalamion), పల్లెటూరి పాటలు (Country ditty), నృత్యగీతాలు ప్రభువుల విందుల్లో ప్రదర్శించేవి (Masques); ఊరేగింపు పాటలు (Pageant Songs) వ్రాసినాడు. అతడి నృత్యగీతాలు మొదటి జేమ్స్ ప్రభువు విందులలో ప్రదర్శింపబడినవి (Lords Masque 1613).

Percival Vivan వ్రాసినాడు – 'థామస్ కాంపియాన్ కవిత్వం, సంగీతం, వైద్యంలో నిష్ణాతుడు' – 'A true son of Apollo, as he was never tired of urging; clothed with that finer tact and sympathy which comes to a good physician'.

4. **థామస్ కారీ (Thomas Carew 1595 to 22-3-1640)** ఆంగ్లకవి, Cavalier Group of Caroline Poets లో ఒకడు.



కారీ రచనలు– A mine of rich and pregnant fancy - అద్భుతమైన ఊహలతో కూడి ఇంద్రియాలను సమ్మోహనపరచే కవిత్వం; జాన్‌సన్ కవితాశైలి, డొని దృశ్యచిత్రణ రెండూ కలగలసిన రచనా వైదుష్యం మనకు కారీ కవితలలో కానవస్తుంది.

మొదటి ఛార్లెస్ ప్రభువును ఇంగ్లీషు అంతర్యుద్ధకాలంలో (1642) సమర్థించిన కవులు Cavalier Poets గా పిలువబడినారు. (Cavalier అనే పదాన్ని ఆరోజుల్లో roistering gallants - దర్జారాయుళ్లుగా తిట్టుపదంగా వాడినా

– ఛార్లెస్ అనుయాయులకు Cavalier అనే మాట (అశ్వికుడు, Mounted Soldier) పర్యాయ పదమైనది. Round Heads - పార్లమెంటును సమర్థించినవారు – వీళ్లలో Puritans - ఇంగ్లండు చర్చిని పరిశుద్ధపరచదలుచుకున్నవాళ్లు Presbyterians – ప్రొటెస్టంట్లలో దైవశాసనాన్ని నమ్మేవాళ్లు – అందరికీ సమాన హోదా ఉండాలనేవాళ్లు; Independents - స్వతంత్రులు).

Cavalier Poets లో ముఖ్యులు– Robert Herrick, Richard Lovelace, Thomas Carew, Sir John Suckling - వీరి కవిత్వం – మతం, వేదాంతం, కళల గురించికాక – శీలాన్ని, ఆనందాన్ని, సంతృప్తిని, ఆడంబరాల్ని వ్యక్తం చేస్తాయి.

ఏరోజుకారోజు ('Carpe diem') బతకాలి హాయిగా అనేది వీరి సిద్ధాంతంగా కనిపిస్తుంది.

17వ శతాబ్దపు తొలి దశలోని కవులను Cavaliers గా, Metaphysical Poets గా విభజించవచ్చును. జాకొబియన్ కవులైన (మొదటి జేమ్స్ (1603) కాలం = James (English) - Gemmes (French - Jacomus (Latin) Jacobus (Latin - Iakobus (Greek) - Yakobe (Hebrew) - Ben Jonson, John Donne లను Cavalier, Metaphysical Styles కు ఆద్యులుగా పిలుస్తారు.

5. **విలియం కార్ట్‌రైట్ (William Cart Wright 1-9-1611 to 29-11-1643)** ఆంగ్లకవి, నాకటకర్త, మతబోధకుడు.



ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో మెటాఫిజిక్స్‌లో రీడర్‌గా పనిచేసినాడు. ప్రముఖ కవి Ben Jonson కు వారసుడిగా– 'Sons of Ben' (Richard Brome, Thomas Nabbes, Henry Glapthorne, Thomas Kiligrew, Sir William Davenant, William Cartwright, Shackerlay Marmion, Jasper Mayne, Peter Hausted, Thomas Randolph, William Cavendish) – వీళ్లు లండన్ మధుశాలల్లో (Taverns) సమావేశమై – బెన్ ప్రతిపాదించిన Rules of Convivialety - నియమాలను పాటించేవారు.

Metaphysical Poets గా పిలువబడిన కవులలో ముఖ్యులు- John Donne, George Herbert, Henry Vaughan, Andrew Marvell, Richard Carshaw.

విలియం కార్ట్‌రెట్ ముప్పై రెండేళ్ళ వయసులో Camp fever తో కన్నుమూసినాడు. మొదటి ఛార్లెస్ ప్రభువు సంతాప సూచకమైన దుస్తులను కార్ట్‌రైట్ అంత్యక్రియల రోజున ధరించాడని అంటారు.

6. **జాన్ క్లేర్ (John Clare 13-7-1793 to 20-5-1864)**. వ్యవసాయ కూలీ కుమారుడైన జాన్ క్లేర్ ఇంగ్లండ్ గ్రామీణ వాతావరణాన్ని, అది విధ్వంసమైన పరిస్థితుల్ని హృద్యమంగా వర్ణించినాడు. 19వ శతాబ్దపు ఆంగ్ల కవులలో ముఖ్యుడుగా ఇప్పుడు విమర్శకులితడిని కొనియాడుతున్నారు. The Greatest Labouring Class Poet that England has ever produced అని జొనాథన్ బేట్స్ ఇతడిని పొగిడినాడు.



Descriptive of Rural life and scenery (1820), Village ministrel and other poems, Rural Muse, Northamptionshire Peasent Poet గా పిలువబడిన జాన్‌క్లేర్- విపరీతమైన భ్రాంతులతో బాధపడేవాడు.

తనకు ఇద్దరు భార్యలని, తాను Prize fighter నని, క్రితం జన్మలలో లార్డ్‌బైరన్, షేక్‌స్పియర్‌నని చెబుతూ లార్డ్‌బైరన్ రచనల్ని తన శైలిలో తిరగరాసినాడు. మానసిక వైద్యశాలలో ఉన్నపుడు అతడు 'I am' అనే పేరుపొందిన కవితను వ్రాసినాడు.

తన 71వ ఏట 20-5-1864 నాడు చనిపోయినాడు. 19వ శతాబ్దంలో దాదాపు మరచిపోబడిన అతడి కవితలను Arthur Symos (1908), Edmond Blunden (1920), John, Anne Tibble (1935) లాంటివాళ్లు మరల వెలుగులోకి తెచ్చినారు.

7. **రాబర్ట్ హెర్రిక్ (Robert Herrick 24-8-1591 to 15-10-1674)** 17వ శతాబ్దపు ఆంగ్ల గేయకవి, మతబోధకుడు. Hesperides అతడి రచనలలో ప్రముఖమైనది. అతడి కవిత Carpe diem (To the virgins, to make

much of time) Gather ye rosebuds while ye may) - దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకో - అని చెప్పే వాక్యాలు ఎంతో ప్రసిద్ధిగాంచినవి.



జీవితాంతం బ్రహ్మచారిగానే ఉన్నాడు. ఇతడి కవితలలోని స్త్రీలు కల్పిత పాత్రలని విమర్శకుల అభిప్రాయం. గోల్డ్‌స్మిత్ - స్వర్ణకారుడి కుటుంబంలో జన్మించిన Robert Herrick 1629లో Viear of Deanprior in Devonshire గా నియమించబడినాడు. 1647 అంతర్యుద్ధంలో తొలగించబడినా, రెండవ ఛార్లెస్ ప్రభువు కాలంలో (1660) మరల 'వికార్'గా నియమింపబడినాడు. అతడు వ్రాసిన Monometers -లో ప్రసిద్ధికెక్కినవి- "Thus / Passby / And die; As one / unknown / and gone" -

అతడి కవితలలో ముఖ్యమైనవి- Cherry Ripe, Upon Julia's Clothes, Corrrina going a Maying. విక్టోరియన్ కవి స్విన్‌బర్న్, హెర్రిక్‌ను- The greatest song writer ever born of English race గా అభివర్ణించినాడు.

8. **మైఖేల్ డ్రేటన్ (Michael Drayton 1563 to 23-12-1631)** ఎలిజబెతన్ యుగంలో పేరుగాంచిన ఆంగ్లకవి. ఎలిజబెతన్ రాణి (1558-1603) కాలం ఇంగ్లీషు చరిత్రలో స్వర్ణయుగంగా పిలుస్తారు. Britannia పదం 1572లో తొలిసారిగా వాడబడి అనేక విజయాలకు చిహ్నమైనది.



మైఖేల్ డ్రేటన్ మొదటి పుస్తకం- The Harmony of the Church (ఈ పుస్తకాన్ని Public Order తో ధ్వంసం చేసినారు). తరువాత Rowland పేరుతో 64 సానెట్లను వ్రాసి Idea's Mirror అనే పేరున ప్రచురించినాడు.

'Ode' అనే పదాన్ని Lyrical Poem కు సమానార్థకంగా ప్రాచుర్యంలోకి తెచ్చినాడు. Short, Staccato, Anacreontics Measure కు నిర్మాణకర్త. (Anacreon - గ్రీకు కవి - ప్రేమ, మధువుల గురించి Seven Syllables

– లఘువు, గురువు – లఘువు, గురువు ఇలా; Anaclastic - రెండు లఘువులు, రెండు గురువులు, రెండు లఘువులు, రెండు గురువులు)

డ్రేటన్ ముఖ్య రచనలు– Matilda, Mortimeriados, The Legend of Robert, Duke of Normandy.

1603లో మొదటి జేమ్స్ ప్రభువు ప్రాపకాన్ని కోల్పోయినాడు. Satire లు, The Battle of Agnicourt, అనేక Pastoral Songs వ్రాసినాడు. బెన్‌జాన్సన్, డ్రమ్మండ్, విలియం బ్రౌన్, జార్జి విథర్‌లు ఇతడికి పరిచయస్తులు. షేక్స్‌పియర్, డ్రేటన్, బెన్‌జాన్సన్‌లు స్నేహితులనేది ఒక వదంతి.

23–12–1631 నాడు లండన్‌లో పరమపదించినాడు. అతడి దేహాన్ని Poet's Corner, Wet Minister Abbeyలో ఖననం చేసినారు.

9. **జార్జి గస్కోయిని (George Gascoigne 1535 to 7-10-1577 )** ఇంగ్లీషు కవి, సైనికుడు. ఎలిజబెతన్ కవులలో ముఖ్యుడు. మొదటి ఎలిజబెత్ రాణిని కన్యాదేవత– Virgin Goddess గా, రాజ్యానికి, ప్రజలకు అంకితమైన రాణిగా కీర్తించినాడు. ఇతడి రచనలలో ముఖ్యమైనవి A discourse of the Adventures of Master F.J. (1573); తొలి ప్రముఖ వచన రచనలలో ఒకటి; The Supposes (1573) Gascoignes Wodmanship - చిన్ని కవిత; Ryme in English మొదటి వ్యాసం ఇంగ్లీషు కవిత్వంపై (1525) వ్రాసినాడు.



డచ్ ప్రజల తిరుగుబాటుకు నాయకత్వం వహించి ఎనభై ఏళ్ల యుద్ధంలో ముఖ్య నాయకుడైన మొదటి విలియం– Prince of Orange, (William of Orange, William the Silent)కు మిత్రుడైనాడు. యుద్ధాల తరువాత అతడి కవితలు ప్రచురింపబడినవి.

10. **బెన్ జాన్సన్ (Ben Jonson 11-6-1572 to 6-8-1637)** ఇంగ్లీషు నాటక రచయిత, కవి, నటుడు, సాహిత్య విమర్శకుడు. 17వ శతాబ్దంలో ఆంగ్ల సాహిత్యంపై చెరగని ముద్ర వేసినవాడు. Comedy of Humours



సిద్ధాంతాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చినాడు. అతడి నాటకాలలో ముఖ్యమైనవి– "Every man in his humour" (1610); Bortholomen Fayre - A Comedy (1614); మొదటి జేమ్స్ ప్రభువు కాలంలో షేక్స్‌పియర్ తరువాత స్థానాన్ని సంపాదించినవాడు Ben Jonson. అతడి Lyrical Poetry - గేయకవిత్వం అసాధరణమైనది.

మొదటి జేమ్స్ ప్రభువు ఆదరణ చూరగొన్నప్పటికీ 1620 నాటికి బెన్‌జాన్సన్ కీర్తి తగ్గుముఖం పట్టసాగింది. Tribe of Ben – బెన్ శిష్యబృందం అతడి పతకాన్ని పట్టుకుని ముందుకు నడిచారు (Robert Herrick, Richard Lovelace, Sir John Suckling). మొదటి ఛార్లెస్ ప్రభువు (1625) పదవిలోకి వచ్చినాక కొంత రాజాదరణ పెరిగినది. తనను పద్దెనిమిది అంగుళాల స్థలంలో ఖననం చేయమని కోరడం వలన అతడిని నిలువుగా నించున్న స్థితిలో ఖననం చేసినారు.

షేక్స్‌పియర్‌కు సమకాలికుడిఆ, విమర్శకుడిగా (Wanted art - Lacked Skill - అన్నాడని), Mermaid Tavern లో కలిసి తిరిగినట్లుగా, షేక్స్‌పియర్ కంపెనీ, బెన్‌జాన్సన్ నాటకాలను ప్రదర్శించినట్లుగా విమర్శకులు భావిస్తున్నారు.

'Yet must I not give Nature all, Thy art
My gentle Shakespeare, must enjoy a part'

అనే వాఖ్య; 'Small Latinae, Lesse Greek' –అనే మాట బెన్‌జాన్సన్, షేక్స్‌పియర్‌పై చేసిన విమర్శలను స్పష్టంగా తెలియజేస్తాయి.


Ben Jonson - a towering literary figure, One of the most vigorous minds that ever added strength of English literature.

The first poet laureate గా బెన్‌జాన్సన్ పిలువబడినాడు. జాన్‌సన్‌ను Cavalier Poet గా John Donne ను Metaphysical Poet గా విమర్శకులు భావిస్తారు.

జాన్‌సన్ తన Timber or Discoveries లో వ్రాసినట్లు– "Language most shows a man; speak, that I may see thee; It springs out of

the most retired and in most parts of us and is the image of the parent of it, the mind. No glass renders a man's form or likeness so true as his speach"

**11. రుడ్యార్డ్ కిప్లింగ్ (Rudyard Kipling 30-12-1865 to 18-1-1936)**



ఆంగ్ల కథారచయిత, కవి, నవలా రచయిత. ఇతడి రచనలలో ప్రసిద్ధమైనవి– The Jungle Book (1894); Kim (1901) (నవలలు); The Man who would be King (1888) (కథ); Mandalay (1890), Gunga Din (1890); The Gods of the copy book headings (1919); The White-man's Burden (1899); If (1910) కవితలు.

కథా రచనలో నూతన విధానాలను కనుగొన్నవాడిగా ఎంతో ప్రసిద్ధి కెక్కినాడు. అతడి చిన్నపిల్లల పుస్తకాలు– (బాలసాహిత్యం) ఎంతో పేరు తెచ్చుకున్నాయి. 19, 20 శతాబ్దాలలో విరివిగా రచనలు చేసినవాడిగా, The Most complete man of Genius గా పొగడబడినాడు (Henry James). 1907లో Nobel Prize in Literature పొందినాడు. (ఆంగ్ల సాహిత్యానికి తొలి నోబుల్ బహుమతిని, పిన్నవయసులో పొందిన ఖ్యాతిని దక్కించుకున్నాడు).

పలుమార్లు ఆస్థాన కవి పదవిని, Knight hood ను ఇస్తానన్నా తిరస్కరించినాడు. George Orwell ఇతడిని "A Prophet of British Imperialism" గా పిలిచినాడు.

**12. జాన్ విల్మాట్ (John Wilmot 1-4-1647 to 26-7-1680)** 2nd Earl of Rochester. ఆంగ్లకవి. రెండవ ఛార్లెస్ సభలో ప్రతినిధి.



ప్యూరిటన్ల Spiritual Authoritarianism కు వ్యతిరేకంగా రెండవ ఛార్లెస్ ఏర్పరచిన Restoration Court లో సభ్యుడు. Andrew Marvell ఇతడిని The best English Satirist గా పిలిచినాడు. విక్టోరియన్ యుగంలో నిషేధించబడిన ఇతడి కవిత్వం 1920 నుండి వెలుగులోకి తేబడినది.

(గ్రాహంగ్రీన్, ఎజ్రాపౌండ్‌ల వలన). ఇతడికి పేరు తెచ్చిన కవిత A Satyr against Reason and Mankind.

33 ఏళ్ల వయసులో జాన్ విల్మాట్ సుఖవ్యాధుల వలన చనిపోయినాడు.

**13. శామ్యూల్ టేలర్ కాలరిడ్జి (Samuel Taylor Coleridge 21-10-1772 to 25-7-1834)** ఇంగ్లీషు కవి, విమర్శకుడు, వేదాంతి. తన స్నేహితుడు విలియం వర్డ్స్‌వర్త్‌తో కలిసి Romantic Movement (1800−1850) (భావవాదానికి) ఆద్యుడైనాడు. Lake district పై కవితలు వ్రాసిన (వర్డ్స్‌వర్త్, కాలరిడ్జి, సౌతీ, డొరొతి, ఛార్లెస్ లాంబ్, లాయడ్, హార్లీ, విల్సన్, క్విన్సీ) Lake Poets లో ముఖ్యుడు. ఇతడి రచనలలో ముఖ్యమైనవి− The Rime of the Ancient Mariner, Kubla Khan (కవితలు); Biographia Leteraria (వచనం), షేక్స్‌పియర్‌పై విమర్శనా వ్యాసాలు, జర్మన్ ఐడియాలజీ వ్యాప్తి చేసినవాడిగా, Suspension of Disbelief లాంటి పదబంధ సృష్టికర్తగా; ఎమర్సన్ లాంటి వాళ్లకు ప్రేరణ నిచ్చిన వాడిగా, American Transcendentalism వేదాంత భావంపై (in herent good ness of both people and Nature) ప్రభావాన్ని చూపినవాడిగా పేరు తెచ్చుకున్నాడు.



జీవితకాలమంతా Bipolar disorderతో, Rheumatic fever తో బాధపడినాడు. దానికి వాడిన మందులలో Laudanum ముఖ్యమైనది కాగా దాని వలన గంజాయికి (Opiom) అలవాటు పడినాడు.

25 జులై 1834 నాడు High gate, London లో తాను 18 ఏళ్ల నుంచి ఉంటున్న Gillman ఇంటిలోనే Heart Failure తో తుదిశ్వాస విడిచినాడు.

కాలరిడ్జి కవితలలోని Exquisite metrical movement, Imaginative phrasing − అద్భుత నడక; అపూర్వ పదబంధపు కూడికలు పాఠకులను తన్మయత్వంలో ముంచెత్తుతాయి.

## Dr. LANKA SIVA RAMA PRASAD

M.B.B.S; M.S (General Surgery);
M.Ch (Cardio Thoracic & Vascular Surgery)
FIVS (Fellow in Vascular Surgery)
Post Graduate Diplomate in Human Rights
Post Graduate Diplomate in Television Production
Web Engineer- Web Designer
Fellow of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Cell Animation Artist (Heart Animation Acadamy - Hyderabad)
Computer Animation Specialist (Pentafour- Chennai)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)




# డాక్టర్ లంకా శివరామప్రసాద్ రచనలు

**కవిత్వం (తెలుగు)** **(Poetry) :**

1. ఆల్కెమీ
2. వానమబ్బుల కాంతిఖడ్గం
3. టీకప్పులో తుఫాను
4. తంగేటి జున్ను
5. కర్కాటకం (క్యాన్సరు) (First Poetry Book about Cancer in Telugu)
6. ఒక సరస్సు-అనేక హంసలు (First Poetry Book about Psychiatry in Telugu)
7. మరణ శాసనం - దీర్ఘ కవిత.
8. శ్రీ లలితాసహస్రనామ స్తోత్రం

**కవిత్వం (ఇంగ్లీషు)** **(Poetry) :**

1. **Shades**
2. **The Twilight Zone**

**నవలలు** **(Novels) :**

1. **In Search of Truth (English)**
2. సత్యాన్వేషణలో (తెలుగు)
3. జీనోమ్ (తెలుగు) (First Biotechnology Novel in Telugu)

**కథలు, వ్యాసాలు** **(Stories, Essays) :**

1. కత్తి అంచుపై... (First Noir Stories in Telugu)
2. ఛుప్ కె ఛుప్ కె (రహస్యభాష) (స్త్రీల వ్యాధులు)
3. అక్షరార్చన

**ఇతరాలు** **(Others) :**

1. దీప నిర్వాణగంధం (About Death)
2. స్వప్నశాస్త్రం (Dreams-1)
3. **కలలు–పీడకలలు** (Dreams-2)
4. సంఖ్యాశాస్త్రం (Numerology)
5. **How to be Happy**
6. **డా. జయదేవ్ కార్టూన్లు**
7. **Bouquet of Telugu Songs and Poems**

**అనువాదాలు** **(English to Telugu) Translations :**

1. ఇలియాడ్ (Homer) - **Iliad**
2. ఒడెస్సీ (Homer) - **Odyssey**
3. ఎపిక్ సైకిల్ (Homer) - **Epic Cycle**
4. మూడు గ్రీకు ట్రాజెడీలు - **Three Greek Tragedies**
5. ఈనీడ్ (Virgil) - **Aenied**
6. తీర్థయాత్రికుని ప్రగతి (John Bunyan) - **Pilgrims Progress**
7. పారడైజ్ లాస్ట్ & రిగైన్డ్ (John Milton) - **Paradise Lost & Paradise Regained**
8. డివైన్ కామెడీ (Dante) - **Divine Comedy**
9. ఫాస్ట్ (Goethe) - **Faust**
10. నామదేవొ ధసాల్ కవిత్వం (NamDeo Dhasal) Poetry
11. ప్రపంచ ప్రసిద్ధ కథలు (World Famous Stories)
12. విలియం బ్లేక్ కవిత్వం (William Blake Poetry)
13. రసధుని (Russian Poetry)
14. జలపాతం **(అష్టాదశ ఆంగ్ల కవుల కవిత్వం)** (18 English Poets)
15. క్రీస్తు అద్భుతగీతాలు (The Wonderful Poems on Christ)
16. క్రీస్తు నడచిన దారి (The Path of Christ)
17. మస్నవి **1 – 6** (మౌలానా జలాలుద్దీన్ రూమి) - **Masnavi**
18. పక్షుల సభ **(ఫరీదుద్దీన్ అత్తర్)** - **Conference of Birds**
19. శిలప్పదికారం (తమిళ సాహిత్యం) - **Silappadikaram**
20. మణిమేఖల (తమిళ సాహిత్యం) - **Manimekhala**
21. తమిళ సరస్వతి అందెల రవళి (తమిళ సాహిత్యం) - **Sangam Poetry**
22. డబ్బు–మని–షి - **Money Poetry**
23. శాంతి యుద్ధం - **War-Peace Poetry**

24. ఎమిలి డికెన్‌సన్ కవిత్వం 1-5 (తెలుగులో)
25. సౌగంధిక (కవిత్వం)
26. తూర్పు-పడమర (కవిత్వం) (Master Poems in English)
27. ప్రేమ కురిసిన వేళలో... (కవిత్వం) (Master Poems in English)
28. వాళ్లు ముగ్గురు (కవిత్వం) (Master Poems in English)
29. అలనాటి కొత్తగాలి (కవిత్వం) (Master Poems in English)
30. మంచు తుఫాను (కవిత్వం) (Master Poems in English)

**అనువాదాలు** (తెలుగు మరియు ఇతర భాషల్నుంచి ఇంగ్లీషులోకి) **Translations :**

1. **Modern Bhagavad Geeta** (Poetry) (Vyasa)
2. **Soundarya Lahari** (Poetry) (Sankaracharya)
3. **Bhagavatam** (Poetry) (Potana)
4. **Samparayam** (Poetry) (Suprasanna)
5. **The Tree of Fire** (Poetry) (Anumandla Bhoomaiah)
6. **The Pool of Blood** (Novel) (Ampasayya Naveen)
7. **The Poems of Kuppam** (Poetry) (Seeta Ram)
8. **The Broken Grammar** (Poetry) (T.W. Sudhakar)
9. **We need a language** (Poetry) (T.W. Sudhakar)
10. **This is No Streaking** (Stories) (K.K. Menon)
11. **The Voice of Telangana** (Poetry) (Madiraju Ranga Rao)
12. **Satarupa** (Poetry) (A.K. Khanna)
13. **Fire & Ice** (Poetry) (Rama Chandramouli)
14. హిందీ నుంచి తెలుగులోకి - మధుశాల (హరివంశరాయ్ బచ్చన్)

**శతకాలు (Poetry) :**

1. కుయ్యోమొర్రో శతకం
2. భైరవ శతకం
3. కాయగూర శతకం
4. అయ్యబాబోయ్ శతకం

**త్వరలో (Poetry) :**

1. దైవమార్గం (మహమ్మదీయ మతం) (Poetry)
2. సెలయేరు (Master Poems - English to Telugu)
3. ఎండా-వానా (కవిత్వం) (Master Poems in English)

4. **పిల్లనగ్రోవి పిలుపు** (కవిత్వం) (Master Poems in English)
5. **నాలుగు దిక్కులు** (కవిత్వం) (Master Poems in English)
6. **అల్లంత దూరాన ఆ పాట వినవచ్చె** (కవిత్వం) (Master Poems in English)
7. **దివ్య వస్త్రాల కోసం** (కవిత్వం) (Master Poems in English)
8. **ఆమని** (కవిత్వం) (Master Poems in English)
9. **ఒక మధుశాల** (కవిత్వం) (Master Poems in English)
10. **కొత్త దీపాలు** (కవిత్వం) (Master Poems in English)
11. **మరుభూమి** (కవిత్వం) (Master Poems in English)
12. Odysseus Elytis '**The Axion Esti**' **Worthy it is - ఇది విలువైనది.**
13. Frederico Garfcia Lorca "**Love & Death**" - **ప్రేమ - మృత్యువు**
14. **పదివేల పంక్తులు** (ప్రపంచశాంతి కోసం) ఎడ్విన్ కార్డివిల్లా **(Part-I)**
15. Bees Need No Invitation When Flowers Bloom...
16. **పాబ్లో నెరుడా కవిత్వం-1**

ప్రపంచ సాహిత్యం-38

# మంచు తుఫాను



వెచ్చగా ఉన్న ప్రేమ ఆనందాన్నిస్తే, శీతలమైన ప్రేమ బంధాలను కోసివేస్తుంది.
ప్రేమ విజయం సాధించాలంటే మంచుతుఫానును తట్టుకోగలగాలి.
'మంచులా గడ్డకట్టిన నా హృదయాన్ని కరిగించేది ప్రేమ ఒక్కటే!
అది లేనప్పుడు నేనిలానే మంచులా గడ్డకట్టిపోతా'నంటాడు రాబర్ట్ హెర్రిక్.

ప్రేమ అనే జ్వాలాఖడ్గం చేసే గాయాలు, జ్ఞాపకాలు విఫల ప్రేమ సృష్టించే
మంచుతుఫానుల విధ్వంసాలు, విలాపాలు పాఠకుల హృదయాల్ని
పిండేవిధంగా వ్యక్తీకరించబడిన ఈ కవితలు ఏనాటికీ చిరస్మరణీయాలే!

ఆంగ్ల సాహిత్యంలోని Master Poems ను అనువాదం చేసే మహాయజ్ఞంలో
వెలువడుతున్న మరో మనోజ్ఞ కవితా సంపుటి 'మంచుతుఫాను'.
ఎందరో లబ్ధప్రతిష్ఠులైన కవుల కవితలను పొందుపరచుకున్న ఈ పుస్తకం
తెలుగు సాహితీ ప్రియుల మన్ననలను అందుకుంటుందని
సృజనలోకం గాఢంగా విశ్వసిస్తున్నది.



డాక్టర్ లంకా శివరామప్రసాద్